


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 230 | కర్నూలు | గురువారం సెప్టెంబర్ 18 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




## ప్రతి ఇంటికీ ఫైనాన్స్ మినిస్టర్ మహిళలే

విశాఖపట్నం, సెప్టెంబర్ 17: 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడానికి, పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కంకణం కట్టుకుని పనిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు(అఓ అప్త్రజీనిటతీజీఎజీఎబీ ఔజీతీటబీ) అన్నారు. స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ఆబిడ్డల ఆరోగ్యం ఏ విధంగా కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో భారత్ ను 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో ఆర్థిక వ్యవస్థకు తీసుకువచ్చారని... 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ ఫైనాన్స్ మినిస్టర్ మహిళలే అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య సమస్యతో కుటుంబం మొత్తం మీద భారం పడుతుందని.. అందుకోసం ప్రతి కుటుంబానికీ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకు వస్తున్నామన్నారు. ఆడబిడ్డలు ఆరోగ్యం కోసం ఈ మెడికల్ క్యాంప్ ప్రారంభించామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ కోసం పని చేస్తున్నామన్నారు. విశాఖ ప్రజలు మంచి మనషుల్నారు చంద్రబాబు. వైజాగ్ సేఫెస్ట్ సిటీ ఇన్ ఇండియా అని.. దేశంలో మంచి సిటీగా మారుతుందని పేర్కొన్నారు.మహిళలు ప్రతి రోజు ఒక అర గంట .. మన కోసం కేటాయిస్తే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఆయిల్, షుగర్, ఉప్పు తగ్గిస్తే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఆరోగ్యం కోసం రూ.20వేల కోట్ల ఖర్చు పెడుతున్నామని.. అందరికీ ఇన్సూరెన్స్ ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పుకొచ్చారు. ట్రీట్మెంట్ ఖర్చు కంటే హాస్పిటల్ ఖర్చు పెరుగుతోందన్నారు. బిల్గేట్ ఫౌండేషన్, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో సంజీవని కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రాబాబు నాయుడు వెల్లడించారు.


## అమరావతిలో రేపటి నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు



అమరావతి: రాష్ట్ర రాజధాని అమరావతిలో రేపటి నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:00 గంటలకు శాసనసభ, 10:00 గంటలకు శాసన మండలి సమావేశాలు మొదలవుతాయి.సమావేశాల నిర్వహణపై సమీక్ష అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి చీఫ్ సెక్రటరీ డీజీపీ తో పాటు ఇతర కీలక అధికారులు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాలకు పటిష్ట భద్రతపై చర్చించారు.రేపు ప్రశ్నోత్తరాలతో ప్రారంభం రేపటి ఉభయ సభలు ప్రశ్నోత్తరాలతో ప్రారంభం కానున్నాయి. ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై సభ్యులు ప్రశ్నలు వేస్తారు. ప్రశ్నోత్తరాల అనంతరం శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ (బిజినెస్ అడ్వైజరీ కమిటీ – బాఅ) సమావేశమవుతుంది. ఈ సమావేశంలో వర్షాకాల సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలన్న దానిపై నిర్ణయం తీసుకోనున్నారు.

## మిథున్ రెడ్డిని తమ కస్టడీకి అప్పగించండి..

### కోర్టులో సిట్ పిటిషన్



అమరావతి, సెప్టెంబర్ 17: ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఏ4, ఎంపీ మిథున్ రెడ్డిని తమ కస్టడీకి అప్పగించాలంటూ బుధవారం కోర్టులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారించేందుకు ఎంపీ మిథున్ రెడ్డిని తమకు ఐదు రోజుల పాటు అప్పగించాలంటూ సిట్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే మద్యం కుంభకోణంలో అరెస్టయిన ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే.మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న ఐఏఎస్ విశాంత్రి అధికారి ధనుంజయ్ రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలతోపాటు గోవిందప్ప బాలాజీలకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి మాత్రం బెయిల్ మంజూరు కాలేదు.అలాగే ఎంపీగా ఉన్న తాను.. ఉప రాష్ట్రపతి ఎన్నిక ల్లో తన ఓటు హక్కు వినియోగించుకోవాలంటూ బెయిల్ కోసం మిథున్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయనకు సైతం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుని.. సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు రాజమండ్రి సెంట్రల్ జైలులో లొంగిపోవాలంటూ ఎంపీ మిథున్ రెడ్డికి కోర్టు స్పష్టం చేసింది. ఇంకో వైపు మద్యం కుంభకోణంలో భాగంగా భారీగా నగదుతోపాటు ఆస్తులను సైతం ప్రభుత్వ అధికారులు జప్తు చేసిన సంగతి తెలిసిందే.

# అణు బెదిరింపులకు బెదరం..!



## హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాం: ప్రధాని మోదీ

భోపాల్, సెప్టెంబర్ 17: వికసిత్ భారత్‌కు మహిళలు, యువత, పేదలు, రైతులు నాలుగు స్తంభాలని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. 140 కోట్ల మంది భారతీయులతో వికసిత్ భారత్ కోసం సంకల్పం చేశామన్నారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తల్లులు, సోదరీమణులకు అంకితం చేసినట్లు ప్రకటించారు.అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. దేశంలోని కోట్లాది మంది తల్లుల ఆశీర్వాదం ఉంటే తాను ఏదైనా సాధిస్తానని స్పష్టం చేశారు. కోటాను కోట్ల తల్లులు తనకు ఎన్నోసార్లు ఆశీస్సులు అందించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ఇంట్లో తల్లి బాగుంటే.. ఇళ్లన్నీ బాగుంటాయని తెలిపారు.˜సెప్టెంబర్ 17వ తేదీన నిజాం పాలన నుంచి హైదరాబాద్‌కు విమోచనం కలిగిందని చెప్పారు. తద్వారా నిజాం అకృత్యాల నుంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కలిగిందన్నారు. ఆ క్రమంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.అణు బెదిరింపులకు భారత్ భయపడదని స్పష్టం చేశారు ప్రధాని. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు బుద్ధి చెప్పామన్నారు. ఆపరేషన్ సిందూర్ హీరోలపై ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. దేశ ఐక్యత కోసంమనసైనికులుఅనే కత్యాగాలు చేశారనిగుర్తు చేసుకు న్నారు. తాము బతికేది దేశం కోసమని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు మధ్యప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. విశాఖలో జరుగుతున్న స్వస్థ్‌నారీస్వశక్తిపరివార్‌అభియాన్‌వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర మంత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మీరు దీర్ఘాయుష్షుతో ఉండాలి..

## ప్రధానికి పవన్ బర్త్‌డే విషెస్



అమరావతి, సెప్టెంబర్ 17: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశానికి మార్గదర్శక శక్తిగా ఎదిగిన నాయకుడు మోదీ అని కొనియాడారు. భారత్ పట్ల ప్రధాన దృష్టి కేవలం పాలన గురించి మాత్రమే కాదని, దేశ ఆత్మను మేల్కొల్పడం అని అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రధానికి పవన్ బర్త్‌డే విషెస్ తెలియజేశారు.'గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ. నరేంద్ర మోడీ జీ మీ అద్భుతమైన ప్రయాణంలో అచంచలమైన క్రమశిక్షణ, నిబద్ధత ద్వారా, మన దేశానికి మార్గదర్శక శక్తిగా ఎదిగిన నాయకుడు మీరు. భారత్ పట్ల మీ దృష్టి కేవలం పాలన గురించి కాదు, దేశ ఆత్మను మేల్కొల్పడం.. ప్రజలలో ఆత్మవిశ్వాసం, గౌరవం, ఐక్యతను పెంపొందించడం. ప్రతి పౌరుడు మన సంస్కృతి, వారసత్వం మరియు జాతీయ గుర్తింపు పట్ల గర్వపడేలా మీరు ప్రేరేపించిన విధానం భారతదేశ స్ఫూర్తిని బలోపేతం చేసింది. ఆత్మనిర్భర్ భారత్ కోసం మీ అవిశ్రాంత కృషి, పేదలు, అణగారిన వర్గాల పట్ల మీ దృఢ సంకల్పం మీ నాయకత్వానికి ఎల్లప్పుడూ గుర్తుండిపోయే లక్షణాలు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం – వీక్షిత్ భారత్ కోసం మీ సంకల్పం ప్రతి భారతీయుడు దేశ నిర్మాణంలో పాల్గొనడానికి ఒక స్పష్టమైన పిలుపు. భారతదేశ ప్రయోజనాలను కాపాడటం, ప్రధాన శక్తులతో భాగస్వామ్యాలను బలోపేతం చేయడం. ఈ ప్రత్యేకమైన రోజున, మీరు ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో ఉండాలని, మన దేశాన్ని నడిపించడానికి అచంచలమైన శక్తిని ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను.




# ఘోరం.. ఏడుగురు స్పాట్ డెడ్..!

నెల్లూరు, సెప్టెంబర్ 17: సంగం మండలం పెరమన వద్ద ముంబై జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. కారును ఢీకొట్టి ఆపై కొంత దూరం వరకు టిప్పర్ లాక్కెళ్లింది. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. మృతుల్లో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక పాప ఉన్నట్లు తెలుస్తోంది.సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు తాళ్లూరు రాధా పేరుపై రిజిస్ట్రేషన్ అయినట్లు పోలీసులు గుర్తించారు. మృతులు నెల్లూరు జిల్లా కేంద్రంలోని ముత్తుకూరు గేటు సమీపంలో గుర్రంవారివీధికి చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో శేషం శేరమ్మ(42), శేషం బాలవెంగయ్య(40), తాళ్లూరి రాధా(38), తాళ్లూరి శ్రీనివాసులు (42), తెల్లగుండ్ల లక్ష్మి(40), తెల్లగుండ్ల శ్రీనివాసులు ఉన్నారు. కాగా.. డ్రైవర్ పేరు తెలియాల్సి ఉంది. ఆత్మకూరులో ఒకరిని పరామర్శించేందుకు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళుతూఉండగాఈప్రమాదంజరిగినట్టు సమాచారం.ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రమాదంపై మంత్రుల సంతాపం : నెల్లూరు జిల్లా సంఘం మండలం పెరమన వద్ద ఘోర రోడ్డు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. భద్రత చర్యలు చేపట్టాలని రవాణా అధికారులకు మంత్రి సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించమని హెచ్చరిస్తూ.. సహాయక చర్యలు తీసుకోవాలని ఫోన్లో అధికారులకు మంత్రి రాంప్రసాద్ ఆదేశించారు. రహదారులపై నియమాల అమలు తప్పనిసరి చేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. జాతీయ రహదారిపై టిప్పర్ లారీ ఢీకొని పలువురు మరణించిన వార్త తీవ్రంగా కలచివేసిందని మంత్రి మండిపల్లి ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే నెల్లూరు రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర రోడ్లు– భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టిప్పర్ – కారు ఢీకొని పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# సంపాదకీయం

## వలసల ఉద్యమం...

అభివృద్ధి చెందిన దేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య వలసలు. ఆయా దేశాల్లో జీవన ప్రమాణాలు అత్యున్నతంగా ఉండటం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉండటంతో ఇతర దేశాల నుంచి వలసలు బాగా పెరిగిపోయాయి. గతంలో వారికి సాదర స్వాగతం లభించేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. చాలా దేశాలలో "స్థానికులకే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దక్కాలి'' అనే నినాదంతో నిరసనలు, ఉద్యమాలు ఊపందుకుంటున్నాయి.లండన్ నగర కేంద్రంలో వలసదారుల వ్యతిరేకంగా భారీ ఆందోళన జరిగింది. వేలాది మంది ప్రజలు పాల్గొన్న ఈ నిరసనలో, ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. యూరప్‌లో వలసదారులపై పెరుగుతున్న వ్యతిరేకత మరోసారి స్పష్టమవుతోంది. యూనైటెడ్ కింగ్ డమ్ (బ్రిటన్) రాజధాని లండన్ లో అనూహ్య రీతిలో చోటు చేసుకున్న నిరసన ఇప్పుడు ప్రపంచాన్ని ఆకర్షిస్తోంది. యూకే చరిత్రలోనే అతి పెద్ద నిరసనగా దీన్ని అభివర్ణిస్తున్నారు. వలసలకు వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీలో లండన్ రోడ్లపైకి 1.10 లక్షల మంది వచ్చి నిరసన తెలిపారు. దీనికి వ్యతిరేకంగా స్టాండ్ అప్ టు రేసిజిమ్ పేరుతో మరో నిరసన జరిగింది.లండన్ లో ఈ నిరసనకు వలసలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న కార్యకర్త టామీ రాబిన్సన్ ఆధ్వర్యంలో యునైట్ ది కింగ్ డమ్ పేరుతో ఈ ప్రదర్శనను నిర్వహించారు. ఈ ప్రదర్శనల్లో అమెరికా.. ఇజ్రాయెల్ జెండాల్ని కొందరు నిరసనకారులు ప్రదర్శించారు. అంతేకాదు.. యూకే ప్రధాని కీర్ స్టార్మర్ విధానాల్ని తప్పుపడుతూ నినాదాలు చేశారు. వలసల్ని వెంటనే వెనక్కి పంపేయాలంటూ వలసలకు వ్యతిరేకంగా నినాదాలు రాసి ఉన్న ప్లకార్డుల్ని పెద్ద ఎత్తున ప్రదర్శించారు. ఈ నిరసనల్లో పాల్గొన్న వారిలో కొందరు మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ అనే క్యాప్షన్ ఉన్న టోపీల్ని ధరించటం గమనార్హం.ఇటీవల కాలంలో బ్రిటన్ కు అక్రమ వలసలు భారీగా పెరిగాయి. ఒక అంచనా ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు 28 వేల మందికి పైగా వలసదారులు పడవల ద్వారా బ్రిటన్ కు చేరుకున్నట్లుగా కొన్ని రిపోర్టులు చెబుతున్నాయి. ఇలా వలసలు పెద్ద ఎత్తున చేరుకోవటంపై స్థానిక జనాభా ఆగ్రహంతో ఉన్నారు. అంతేకాదు.. వలసల్ని ప్రభుత్వం హోటళ్లలో ఉంచటాన్ని తప్పు పడుతున్నారు. అక్రమ వలసలు దేశానికి భారంగా మారినట్లుగా యాంటీ ఇమిగ్రేషన్ నిరసనకారులు మండిపడుతున్నారు.ఈ ర్యాలీకి నాయకత్వం వహించిన టామీ రాబిన్ సన్ కు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ లాంటి ప్రముఖుల మద్దతు ఉందన్న వార్తలు వస్తున్నాయి. వలసదారులు దేశ వనరుల్ని వాడేస్తున్నారని.. స్థానిక ఉద్యోగాల్ని కొల్లగొడుతున్నట్లుగా నిరసనకారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే బ్రిటన్ ఆర్థికవ్యవస్థ తీవ్రకష్టాల్లో ఉంటే.. అక్రమ వలసదారులు దేశానికి భారంగా మారటమేకాదు.. తమ జాతీయ గుర్తింపు.. సాంస్కృతి విలువలు ప్రమాదంలో పడుతున్నట్లుగా భావిస్తున్నారు. నిరసనకారులకు నాయకత్వం వహిస్తున్న టామీ రాబిన్సన్ జర్నలిస్టుగా పని చేస్తున్నారు.వలసలకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న వారికి వ్యతిరేకంగా "స్టాండ్ అప్ టు రేసిజమ్" పేరుతో నిరసన చేపట్టారు. ఇందులో కేవలం 5 వేల మంది మాత్రమే పాల్గొన్నారు. వీరు తమ నిరసనలు తెలిపే వేళలో చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. పోలీసుల ముందస్తు జాగ్రత్తల కారణంగా ఈ రెండు వర్గాలు ఒకరి ఎదుట మరొకరు పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పోటాపోటీగా నిరసనలు నిర్వహించిన నిరసనకారులు ఎదురుపడి ఉంటే పెద్ద సమస్యగా మారటమే కాదు శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమయ్యేదని చెబుతున్నారు.స్టాండ్ అప్ టు రేసిజమ్ పేరుతో నిరసనలు తెలిపిన ఐదువేల మంది సమూహం పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వీరిని చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించగా.. వారిపై వాటర్ బాటిళ్లు.. ప్లకార్డులతో దాడికి పాల్పడ్డారు. ఈ అల్లర్లతో దాదాపు 26 మంది పోలీసు అధికారులు గాయపడగా.. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెబుతునారు. ఈ అల్లర్లకు కారణమైన వారిలో పాతిక మందిని పోలీసులు అరెస్టు చేసినట్లుగా తెలుస్తోంది. అల్లర్లలో పాల్గొన్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోనున్నట్లుగా పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. వలసలకు వ్యతిరేకంగా యూకే చరిత్రలో ఇప్పటివరకు ఎప్పుడూ లేని రీతిలో నిర్వహించిన ఈ భారీ ర్యాలీ రానున్న రోజుల్లో తీవ్రమైన రాజకీయ పరిణామాలకు కారణమవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. విదేశాల నుంచి వచ్చిన వలసదార్లు, ప్రధానంగా భారతీయులకు వ్యతిరేకంగా ఆదివారం ఆస్ట్రేలియాలోని పలు నగరాల్లో ప్రదర్శనలు జరిగాయి. ఒక ప్రణాళిక ప్రకారం 'మార్చ్ ఫర్ ఆస్ట్రేలియా' పేరుతో ఈ ప్రదర్శనలను నిర్వహించారు. భారతీయుల వలసలు దేశ సంస్కృతికి ముప్పు కలిగిస్తున్నాయని నిర్వాహకులు ఆరోపించారు. ఇది 'కొత్త సంస్కృతి స్థాపన'కు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. 100 ఏళ్లలో వచ్చిన గ్రీకులు, ఇటాలియన్ల కన్నా అయిదేళ్లలో వచ్చిన భారతీయుల సంఖ్యే అధికంగా ఉందని విమర్శించారు. వలసదార్ల కారణంగా ఇళ్ల కొరత ఏర్పడిందని, ఉద్యోగ భద్రత తగ్గిందని, జీవన ప్రమాణాలు, పర్యావరణం, జాతీయ గుర్తింపునకు ముప్పు ఏర్పడిందన్నారుఐరోపాలో ఈ సెగ మరింత తీవ్రంగా ఉంది. లండన్ వీధుల్లో ఏకంగా లక్షన్నర మంది వలసలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలో పాల్గొనడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. జర్మనీ, డబ్లిన్, వార్సా వంటి నగరాల్లోనూ ఇదే తరహా ఆందోళనలు జరిగాయి. ఈ పరిణామాలన్నీ విదేశాల్లో విద్య, ఉద్యోగాల కోసం వెళ్లే భారతీయులపై ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం ఆర్థిక భద్రతే కాకుండా, సామాజిక భద్రత కూడా కరవయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ వలస వ్యతిరేక నిరసనలు ముదిరితే, భారతీయులే లక్ష్యంగా జాతి విద్వేష దాడులు జరిగే ప్రమాదం లేకపోలేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం దౌత్యపరంగా గట్టి చర్యలు తీసుకోవడంలో విఫలమైందని రాజకీయ విశ్లేషకులు విమర్శిస్తున్నారు

## మా సమస్యలు పరిష్కరించండి (గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు)



జీలుగుమిల్లి సెప్టెంబర్ 17 ( శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని గ్రామ వార్డ సచివాలయం ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనలో భాగంగా బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో నిఖిల్ మధు కు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ అంశాల సమస్యలను తెలియజేస్తూ సచివాలయ ఉద్యోగుల ను మాతృ శాఖకు అప్పగించాలని. సమయపాలన లేని ఒత్తిడితో కూడిన విధుల నుండి విముక్తి కల్పించాలని. కార్యాలయ పనివేళలు పాటించకుండా వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించడం సెలవులు పండుగలు వేళలు విధులు అప్పగించకుండా ఉండటం మరియు ఇంక్రిమెంట్లు మంజూరు చేయటం అన్ని విభాగాలలో ప్రమోషన్లు సక్రమంగా జరగటం . ఉద్యోగుల బదిలీలలో పారదర్శకంగా పాటించడం.తదితర అంశాలతో వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యలకు పరిష్కారం లభించని పక్షంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక తరపున త్వరలో నిరసనలు కార్యక్రమం చేపడతామని తెలియజేశారు.

## సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించిన సీఎం.





సంఘం సెప్టెంబర్ 17. శ్రీ చక్ర. నెల్లూరు జిల్లా సంఘం మండలం పరిధిలోని పెరమణ గ్రామం సమీపంలోని ఎన్ హెచ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదం పై స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయక చర్యలపై అధికారులు వేగవంతంగా పనులు చేయాలని ఆదేశించినట్లు సమాచారం తెలుస్తుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మృతుల కుటుంబాలకు తీవ్రగ్ర్భ్భాంతి వ్యక్తం చేసినట్లు తెలిసింది. టిప్పర్ కారు ఢీకొన్న ప్రమాదంలో ఏడుగురు అక్కడకక్కడే మృతి చెందడంతో ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు. బాధ్యత కుటుంబాలకు అధికారులు అండగా ఉండాలని ఆదేశించారు. ఎన్ హెచ్ రోడ్డు ప్రమాదం పై మంత్రి సీరియస్. ఆత్మకూరు నియోజకవర్గంలోని సంఘం మండలం సమీపంలోని వెరమణ వద్ద ఎన్ హెచ్ రోడ్డుపై ట్రిప్పరు.కారు ఢీకొన్న సంఘటనలు ఏడు మంది అక్కడక్కదరకే మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి సీరియస్ స్థానిక పాత్రికేయులకు తెలిపారు. మృతుల కుటుంబాలకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తను తగాడ సానుభూతి తెలియపరిచారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న సందర్భాలు ఉన్నందున ఎన్ హెచ్ రోడ్డు నాలుగు లైన్ల ఏర్పాటు చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారి రీజనల్ అధికారి తక్షణమే స్పందించి కేంద్రానికి నివేదిక పంపించాలని ఆదేశాలు పంపించాలని కోరినట్లు తెలిపారు. క్షేత్ర గాత్రులకు వెంటనే సాయం అందించాలని వైద్య అధికారులను సంబంధిత అధికారులను తెలిపారు.ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ. సంగం మండలం పెరమణా జాతీయ రహదారిపై కారు టి ప్పర్ ఢీకొన్న సంఘటన స్థలాన్ని నెల్లూరు జిల్లా ఎస్పీ. అజితా వే జెండ్ల. పరిశీలించారు. అక్?ళి8:29 ఖఓ, 9/17/2025ఠ +91 77802 03352: అక్కడ జరిగిన ప్రమాదంపై సంఘం సీఐ వేమారెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రమాదం జరిగిన సంఘటనలు తప్పు ఎవరు చేసిన వారికి శిక్ష తప్పదని ఆమె తెలిపారు.

## మెడికల్ కాలేజీపై పొలిటికల్ వార్

నెల్లూరు సెప్టెంబర్ 17, ఏపీలో ప్రస్తుతం మెడికల్ కాలేజీల వ్యవహారంపై పొలిటికల్ వార్ జరుగుతోంది. అత్యధిక మెడికల్ కాలేజీలు మా హయాంలో వచ్చాయంటే, లేదు మా హయాంలోనే వచ్చాయంటూ టీడీపీ, వైసీపీ పోటా పోటీగా చెప్పుకుంటున్నాయి. జిల్లాకో మెడికల్ కాలేజీ తెచ్చిన ఘనత మాదేనంటూ జగన్ చెబుతున్నారు, వైసీపీ హయాంలో కట్టింది కేవలం మొండిగోడలేనంటూ టీడీపీ నేతలు కౌంటర్ ఇస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా టీడీపీ సోషల్ మీడియా కౌంటర్ అటాక్ మొదలు పెట్టింది. ఈ అటాక్ తో వైసీపీ సైలెంట్ అవుతుందని అంటోంది. ఆ రెండిటి మధ్య పోలిక.. విజయనగరం జిల్లాలో మెడికల్ కాలేజ్ పరిస్థితి ఇది, అదే విజయనగరంలో వైసీపీ ఆఫీస్ ఇలా తళతళలాడిపోతోంది. అంటూ రెండు భవనాల ఫొటోలను పక్క పక్కన పెట్టి టీడీపీ ఓ టెంప్లేట్ చేసింది. ఏలూరు, రాజమండ్రి, పిడుగురాళ్ల మెడికల్ కాలేజీల ఫొటోలు ఓవైపు, మరోవైపు అదే ప్రాంతంలో ఉన్న వైసీపీ జిల్లా కార్యాలయాల ఫొటోలు జోడించింది. ఈ ఫొటోలు చూస్తే జగన్ ఏచేశారనేది ప్రజలకు క్లియర్ కట్ గా అర్థమవుతుందని అంటున్నారు టీడీపీ నేతలు. టీడీపీ సోషల్ మీడియా ద్వారా విడుదల చేసిన ఈ ఫొటోలు ఇప్పుడు వైరల్ అయ్యాయి. మెడికల్ కాలేజీల పేరుతో 4,500 కోట్ల రూపాయలు అప్పు తెచ్చిన జగన్? ఆ నిధులతో 26 జిల్లాల్లో వైసీపీ పార్టీ ఆఫీసులు కట్టుకున్నాడు. 17 మెడికల్ కాలేజీలు కట్టేశా అంటున్న జగన్ కట్టిన మెడికల్ కాలేజీల పరిస్థితి చూడండి. అదే జిల్లాలో జగన్ కట్టించిన వైసీపీ పార్టీ ఆఫీసుల హంగులు చూడండి మెడికల్ కాలేజీల పేరుతో 4,500 కోట్ల రూపాయలు అప్పు తెచ్చిన జగన్, ఆ నిధుల్ని పక్కదారి పట్టించారని, 26 జిల్లాల్లో వైసీపీ పార్టీ ఆఫీసులను అందంగా కట్టుకున్నారని టీడీపీ అంటోంది. 17 మెడికల్ కాలేజీలు కట్టేశానంటున్న జగన్, వాటి పరిస్థితి ఒక్కసారి చూడాలని చెప్పింది. మెడికల్ కాలేజీల పరిస్థితి చూడండి ? అదే జిల్లాలో జగన్ కట్టించిన వైసీపీ పార్టీ ఆఫీసుల హంగులు చూడండి. అంటూ ఫొటోలు విడుదల చేసింది. పార్టీ ఆఫీస్ ల కోసం రూ.500 కోట్ల ప్రజాధనాన్ని, రూ.688 కోట్ల ప్రభుత్వ భూములని జగన్ మింగేశారని ఆరోపించింది టీడీపీ. మెడికల్ కాలేజీలు కట్టామని చెబుతున్న జగన్, ఒక్కచోట అయినా పూర్తయిన భవనాన్ని చూపించాలని టీడీపీ డిమాండ్ చేస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు కేవలం తమ పార్టీ ఆఫీస్ ల నిర్మాణంపై జగన్ శ్రద్ధ పెట్టారని, అదే శ్రద్ధ మెడికల్ కాలేజీల నిర్మాణంపై పెట్టి ఉంటే ఫలితం ఉండేదని టీడీపీ ఎద్దేవా చేస్తోంది. నిర్ణయం ప్రజలదే.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జిల్లాకో పార్టీ ఆఫీస్ ని ఘనంగా ప్రారంభించుకున్నారు. అప్పట్లోనే టీడీపీ ఈ భవనాలపై ఆరోపణలు చేసింది. ప్రభుత్వ భూముల్లో పార్టీ ఆఫీస్ లు కట్టుకున్నారని విమర్శించింది. తాజాగా ఈ భవనాలు మరోసారి హైలైట్ అయ్యాయి. మెడికల్ కాలేజీలు కట్టకుండా ఏమార్చిన జగన్, పార్టీ ఆఫీస్ లు ఘనంగా నిర్మించుకున్నారని టీడీపీ మరోసారి ఆరోపిస్తోంది. అలాంటి జగన్ మెడికల్ కాలేజీల విషయంలో టీడీపీని నిందించడం ఎంతమేరకు సబబు అని ప్రశ్నిస్తోంది. టీడీపీ ట్వీట్ ప్రస్తుతం వైరల్ గా మారింది. ఏయే ప్రాంతాల్లో మెడికల్ కాలేజీల నిర్మాణం ఎంతవరకు జరిగింది, అదే ప్రాంతాల్లో వైసీపీ హయాంలో ఆ పార్టీ ఆఫీస్ ల నిర్మాణం ఎంత బాగా జరిగిందనేది ప్రజలే ఆలోచించుకునేలా చేశామంటున్నారు టీడీపీ నేతలు

## జూడో క్రీడల్లో రాష్ట్ర స్థాయికి జిల్లా స్థాయికి ఎంపికైన వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు





వెల్దుర్తి సెప్టెంబర్ 17 (శ్రీ చక్ర ) వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఒకపక్క చదువులో ముందు అడుగు క్రమశిక్షణలో ముందడుగు క్రీడల్లో ముందడుగు దినదినాభివృద్ధిలో ముందడుగు ఇలా చెప్పుకుంటూ పోతే ఓ ప్రత్యేకత అది పీఎం శ్రీ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిన్న నంద్యాల జిల్లాలో జరిగిన క్రీడల్లో జూడో క్రీడా లో రాష్ట్రస్థాయి అండర్ 17లో తొమ్మిదో తరగతి విద్యార్థిని యామిని ,అండర్ 14 లో శ్రావణి సెలెక్ట్ అయ్యారు అలాగే జిల్లాస్థాయిలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు హర్షిత, ఉషశ్రీ ,లిప్సిక ,రమ్య ,హేమ, శివానందిని ,సౌమ్య ,వర్షిని , జిల్లా స్థాయిలో లో జూడో క్రీడల్లో లో ప్రథమ స్థానాల్లో వచ్చినారు వెల్దుర్తి పీఎం శ్రీ బాలికల పాఠశాలలో ముందంజ రాబోయే కాలంలో నేషనల్ కూడా సెలెక్ట్ అవుతారని ప్రధానోపాధ్యాయురాలు చంద్రావతి, విద్య కమిటీ చైర్మన్ దాది పోగు రాజేష్ , క్రీడా ఉపాధ్యాయుడు కృష్ణ హరీ, సహా సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు

## జనసేన ఇన్ చార్జ్ లక్ష్మన్నను.. పరామర్శించిన జనసేన నాయకులు



మంత్రాలయం , సెప్టెంబర్ 17,(శ్రీచక్ర) : కామెర్లు వచ్చి అనారోగ్యంతో బాధపడుతున్న మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బీ లక్ష్మన్న ను కౌతాళం జనసేన మండల నాయకులు పరామర్శించారు. బుధవారం స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీలో లక్ష్మన్న ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 2 వ తేదీన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని విజయవంతం చేయడంలో ఆయన అనారోగ్యాన్ని లెక్క చేయకుండా విశేష కృషి చేసిన నేపథ్యంలో ఆయన్ను అభినందించారు. ఇప్పుడైనా ఆరోగ్యం పై దృష్టి సారించాలని కౌతాళం మండలం జనసేన పార్టీ నాయకులు ఎర్రి స్వామి, ఉమాపతి, శివ, అయ్యప్ప లు సూచించారు. కామెర్లతో పాటు కడుపునొప్పితో కర్నూలు దీపక్ తేజ్ హాస్పిటల్ లో పది రోజుల పాటు చికిత్స తీసుకొని పూర్తిగా కోలుకోలేక పోయినా పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని జన సైనికులతో కలిసి కేకు కట్ చేసి సంబరాలతో ఒకరికొకరు తినిపించుకొని సభ కార్యక్రమాలు జయప్రదం చేయడం ఆనందంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి తనదైన శైలిలో ముందుకు వెళ్తున్న లక్ష్మన్నను ప్రశంసించి అభినందించారు.

## యూరియా కొరత లేకుండా చర్యలు

### ప్రజలుసంతోషంగా ఉన్నా..వైసిపికి కడుపుమంటే

### మంత్రి కొల్లు రవీంద్ర ఘాటు విమర్శలు

అమరావతి,సెప్టెంబర్17( :రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని మీడియా సమావేశంలో వెల్లడించారు. రైతులకు ఎప్పుడు ఇబ్బంది వచ్చినా ఆదుకుంటున్నామన్నారు. ప్రజలంతా సంతోషంగా ఉన్నారని.. కానీ, వైకాపాకు మాత్రం కడుపుమంటగా ఉందని విమర్శించారు.

## అటెండెన్స్ పక్కా చేసిన సీబీఎస్ఈ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17, (న్యూస్ పల్స్)సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు తాజాగా కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే 10, 12 తరగతుల బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల అర్హత నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ ప్రకటన వెలువరించింది. కఠినమైన విద్యా పనితీరు, కనీస అటెండెన్స్ లేకుండా ఏ విద్యార్థి పరీక్షలు రాయడానికి వీలులేదంటూ స్పష్టం చేసింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఎస్ఈ ఈ మేరకు నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. జాతీయ విద్యా విధానం 2020కి జవాబుదారీతనం, క్రమశిక్షణ, సరైన అమలును నిర్ధారించడానికి వీటిని జారీ చేసింది. రెగ్యులర్ తరగతులకు హాజరు కాకుండా నమోదు చేసుకునే డమ్మీ విద్యార్థులు, తగిన సౌకర్యాలు లేకుండా అనుమతి లేని సబ్జెక్టులను అందించే పాఠశాలలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు హాజరుకాని విద్యార్థుల కోసం వీటిని తీసుకువచ్చినట్లు బోర్డు పేర్కొంది.బోర్డు నూతన మార్గదర్శకాలు ఇవే..సీబీఎస్ఈ అధికారికంగా పదవ తరగతి, పన్నెండో తరగతిని రెండేళ్ల ప్రోగ్రామ్‌లుగా పరిగణిస్తున్నట్లు ప్రకటించింది. అంటే తొమ్మిదవ తరగతి, పదో తరగతి కలిసి 10వ తరగతి పరీక్షకు పూర్తి కోర్సుగా ఏర్పడతాయి. అలాగే 11వ తరగతి, పన్నెండో తరగతి కలిసి 12వ తరగతి పరీక్షకు పునాదిగా నిలుస్తాయి. బోర్డు తరగతుల్లో తీసుకున్న ఏదైనా సబ్జెక్టు వరుసగా రెండు సంవత్సరాలు చదివి ఉండాలి.ఆలస్యంగా చేరడం లేదా ఫౌండేషన్ తరగతులను దాటవేసే విద్యార్థులు బోర్డు పరీక్షలకు అనర్హులు.బోర్డు పరీక్షలకు అర్హత సాధించాలంటే విద్యార్థుల కనీస హాజరు 75 శాతం కలిగి ఉండాలి. ఈ మేరకు పాఠశాలలు రోజువారీ రిజిస్టర్లను నిర్వహించాల్సి ఉంటుంది.వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు, జాతీయ స్థాయిలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం వంటి తీవ్రమైన పరిస్థితులలో మాత్రమే 25 శాతం వరకు హాజరు మినహాయింపు ఉంటుంది. అయితే తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డాక్యుమెంటేషన్ ఉండాలి.హాజరు తక్కువగా ఉండి, సరైన కారణాలు లేని విద్యార్థులు రెగ్యులర్ అభ్యర్థులుగా నమోదు చేసుకున్నారా? లేదా? అనే దానితో సంబంధం లేకుండా అనర్హులుగా గుర్తిస్తారు.ఔఇఖ-2020 ప్రకారం అంతర్గత మూల్యాంకనాలు ఇకపై ఐచ్ఛిక యాడ్-ఆన్ కాదు. ఇంటర్నర్ అసెస్‌మెంట్ (అంతర్గత మూల్యాంకనం) రెండు సంవత్సరాల పాటు నిర్వహించబడుతుంది.పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కాని విద్యార్థులు ఈ మూల్యాంకనాలను కోల్పోవల్సి ఉంటుంది.అంతర్గత మూల్యాంకన రికార్డులు లేకుండా, సీబీఎస్ఈ ఫలితాలను ప్రకటించదు. అటువంటి విద్యార్థులు థియరీ పరీక్షలకు హాజరైనప్పటికీ 'ఎసెన్షియల్ రిపీట్' విభాగంలో ఉంచబడతారు.పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరి ఐదు సబ్జెక్టులకు అదనంగా మరో రెండు సబ్జెక్టులను ఎంచుకోవచ్చు.పన్నెండో తరగతి విద్యార్థులు ఒక అదనపు సబ్జెక్టును మాత్రమే తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. రెండేళ్ల ప్రోగ్రామ్ అంతటా వీటిని చదవవల్సి ఉంటుంది.ఉపాధ్యాయులు, సీబీఎస్ఈ స్కూల్ అధికారిక అనుమతి లేకపోతే విద్యార్థులు ప్రధాన లేదా అదనపు పేపర్ల సబ్జెక్టులను నమోదు చేసుకోవడానికి అనుమతి ఉండదు.గతంలో అదనపు సబ్జెక్టులను ఎంచుకున్న విద్యార్థులు కంపార్ట్‌మెంట్ లేదా ఎసెన్షియల్ రిపీట్ కేటగిరీలలో ఉంచబడిన వారు ప్రైవేట్ అభ్యర్థులుగా పరీక్ష రాయాల్సి ఉంటుంది

# వినోద వసతుల అభివృద్ధికి చర్యలు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, సెప్టెంబర్ 17 (శ్రీచక్ర): నగరంలోని ప్రజలకు మెరుగైన వినోద సౌకర్యాలు, ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన జొహరపురం రోడ్డులోని ఇండోర్ స్టేడియం, టెన్నిస్ కోర్టు, సి ఎ డి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్, అక్కడే ఉన్న మున్సిపల్ పార్కును పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ఇండోర్ స్టేడియం చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉదయం పూట వ్యాయామం, వినోదం కోసం వచ్చే ప్రజలు సౌకర్యంగా ఉపయోగించుకునేలా శుభ్రత పనులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, నగరంలో పెరుగుతున్న నిర్మాణ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించి పర్యావరణానికి భారం కాకుండా చూసుకోవాలని కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పార్కులను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడమే కాకుండా, పిల్లలు, మహిళలు, వృద్ధులు అందరూ సౌకర్యవంతంగా వినియోగించుకునేలా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని, ప్రతి పౌరుడు ఈ సదుపాయాలను సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తే నగరం మరింత అందంగా, ఆధునికంగా తీర్చిదిద్దబడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని వినోద సౌకర్యాల విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈ నరేష్, ఏఈ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# మోక్షసాధనకు జ్ఞానసముపార్జనయే మార్గం

## అత్యంత భక్తి శ్రద్ధలతో సంపూర్ణ భగవద్గీత పారాయణం



కర్నూలు, సెప్టెంబర్ 17 ( శ్రీచక్ర): మోక్షసాధనకు జ్ఞాన సముపార్జనకు మించిన మార్గం లేదని, ఆ మార్గాన్ని చూపుటకే భగవంతుని అంశతో సద్గురువుల జననం జరుగుతుందని, అటువంటి సద్గురువులలో విద్యాప్రకాశానందస్వామి ఒకరని ధార్మిక ప్రవచకులు ధమాం జగదీశ్ అన్నారు. బుధవారం ఇందిరా ఏకాదశి సందర్బంగా సంపూర్ణ భగవద్గీత పారాయణానంతరం వారు భగవద్గీతపై ధార్మిక ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమంలో గీతాప్రచార ధామం వ్యవస్థాపక అధ్యక్షులు గీతారత్న డి. వి. రమణ, కార్యదర్శి ఇల్లూరి వెంకటరమణ, సింహాద్రి రమేశ్, జగన్, విష్ణుసహస్రనామ సంఘం అధ్యక్షులు మల్లెల పుల్లారెడ్డి, మహాబలేశ్, శ్రీ వేంకటేశ్వర సంగీతనృత్య అకాడమీ వ్యవస్థాపకులు బి. నాగమల్లేశ్వరమ్మ, ధార్మిక ప్రవచకులు గరుడాద్రివనజకుమారి,తిరుమలతిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ ఏకాదశి ప్రసాదం అల్పాహారం అందించారు.

# "హిట్ అండ్ రన్" కేసులపై జిల్లాస్థాయి అధికారులతో సమీక్షించిన న్యాయమూర్తి

కర్నూల్ లీగల్, సెప్టెంబర్ 17 (శ్రీ చక్ర): కర్నూలు జిల్లా ఆవరణలోని న్యాయ సేవాసదన్ లో "హిట్ అండ్ రన్" కేసులపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి జిల్లాస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఉన్న 76 హిట్ అండ్ రన్ కేసులకుగాను 21 కేసుల్లో నష్ట పరిహారం అవార్డు అయిందని అన్నారు. నంద్యాల జిల్లాలో 37 హిట్ అండ్ రన్ కేసులకు గాను 11 కేసుల్లో నష్ట పరిహారం అవార్డు అయిందని అధికారులు తెలిపారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు నష్టపరిహారం అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటనారాయణమ్మ , నంద్యాల జిల్లా జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, నంద్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శివా రెడ్డి, కర్నూలు రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ భారత్ చవాన్, నంద్యాల కర్నూలు డిటిఆర్బి సర్కిల్ ఇన్స్పెక్టర్లు మల్లికార్జున, ఆదిలక్ష్మి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ సంధ్యా రెడ్డి, కర్నూల్ కలెకర్ ఆవీన్ సూపరింటెండెంట్ డీసీఆర్బి ఎన్ శ్రీనివాసరావు, డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆరోగ్య పరిరక్షణతో కుటుంబాల బలోపేతం సాధ్యమవుతుంది

## ఇంచార్జి కలెక్టర్ డా. బి.నవ్య





కర్నూలు, సెప్టెంబర్ 17 (శ్రీచక్ర): మహిళల ఆరోగ్య పరిరక్షణతో కుటుంబాల బలోపేతం సాధ్యమవుతుందని ఇంచార్జి కలెక్టర్ డా. బి.నవ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏ క్యాంప్ లో ఉన్నటువంటి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ మాసోత్సవాలు, 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను నిర్వహించారు.. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి గారు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు. అదే విధంగా 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను కూడా ఈరోజు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. స్త్రీ ఆరోగ్యంగా ఉండడం ఎంత ముఖ్యమైనదని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను క్యాంపెయిన్ మోడ్ లో ఈ కార్యక్రమాన్ని లాంచ్ చేయడం ద్వారా తెలియజేస్తున్నారన్నారు. మన ఇంట్లో అందరూ తిన్న తర్వాతే అమ్మ భోజనం చేయడం అప్పుడప్పుడు మనం గమనిస్తూ ఉంటామని, అది కరెక్ట్ కాదని అందరూ కలిసి భోజనం చేయాలన్నారు. అమ్మల ఆరోగ్యనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఇస్తూ అందుకు పెద్ద పీట వేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఇప్పుడు మనం చూసుకుంటే మన జీవనశైలి విధానం లైఫ్ స్టైల్ మోడిఫికేషన్ ద్వారా కూడా కొంత హెల్తీగా ఉండే పరిస్థితి ఉంటుందన్నారు.. ముఖ్యంగా పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలి అనే విషయం పై ఎక్కువ శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుందని బ్యాలెన్స్ డైట్ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైస్ ఎక్కువ తింటామని, ప్రోటీన్ కంపోనేంట్ లు చాలా తక్కువ ఉంటుందన్నారు. పప్పులు, మిల్లెట్స్, రాగులు, సజ్జలు, కొర్రలు అలాగే పప్పు దినుసులు లాంటివి మన ఆహారంలో ఎక్కువ శాతం మనం తీసుకునే విధంగా ప్రజలలో అవగాహన వచ్చిందన్నారు.. అలాగే ముడి పదార్థాలు, కార్బోహైడ్రేట్లు లాంటివి వినియోగం చేయడం తక్కువ చేసుకోవాలన్నారు. కార్బోహైడ్రేట్లు వినియోగం చేయడం వల్ల ఓబిసిటీ ప్రాబ్లం ఎక్కువ వస్తుందన్నారు.. సమతుల్యమైన ఆహారాన్ని అందరూ కూడా ఇదొక లైఫ్ స్టైల్ మన జీవన శైలిలో దీన్ని ఒక భాగంగా చేసుకోవాలన్నారు.. పిల్లలకి చిన్నప్పటినుంచి ఈ జీవన శైలిని అలవాటు చేయాలన్నారు. కొర్రలు, సజ్జలు తో ఆహార పదార్థాలు చేసి పిల్లలకి తినిపిస్తే మంచిగా పోషక విలువలు ఉన్న సమతుల్యమైన ఆహారం పిల్లలకి అందుతుందన్నారు.. పిల్లలకి కంపల్సరీగా ప్రోటీన్ బేస్ డైట్ ఇవ్వడమనేది చాలా ముఖ్యమన్నారు.. ఒత్తిడి, ఆందోళన వల్ల బిపి అనేది ఎక్కువ వస్తుందన్నారు.. బిపి ద్వారా గుండె సంబంధిత సమస్యలు, నరాలకు సంబంధించిన సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. మహిళలలో ఎక్కువగా మెనోపాస్ టైం కి ఎముకలు బలహీనత పడి నడవడం కష్టంగా ఉండడం లాంటివి చూస్తూ ఉంటామన్నారు. వీటన్నిటిని అధిగమించడానికి మానవ జీవన శైలిలో యోగాన్ని ఒక విధానం కింద మార్చుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రోటోకాల్ ప్రకారం నేర్చుకున్న యోగా కార్యక్రమాలను ప్రతి రోజు కాసేపు చేసిన యెడల ఒత్తిడి, ఆందోళన కి సంబంధించి సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు.. యోగ చేయడం ద్వారా చదువుకునే పిల్లల్లో ఏకాగ్రత మరియు దృష్టి పెరుగుతుందన్నారు.. అదే విధంగా వాకింగ్ కూడా రోజు కి అరగంట చేసిన ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయన్నారు..గర్భవతుల ఆరోగ్యం మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెడతారన్నారు. టేక్ హోమ్ రేషన్ కిట్లు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ ను వారికి అందచేస్తూ వాళ్ళ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉంటారన్నారు. టేక్ హోమ్ రేషన్ కిట్లలో ఇచ్చే ప్రతి పదార్థం కూడా దాంట్లో పోషక విలువలు అన్నీ కూడా ప్రెగ్నెంట్ మహిళ కి అవసరమైనవన్నారు. గర్భవతులు వాటిని తినడం చాలా అవసరమని అప్పుడే కడుపులో ఉన్న బిడ్డ ఎదుగుదల బాగుంటుంది, ప్రాపర్ గా మంచి వెయిట్ తో బేబీ డెలివరీ జరుగుతుందన్నారు. పోషణ్ మాహ్ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు నెల రోజులు వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు) స్క్రీనింగ్ ప్రోగ్రాం కూడా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక మహిళ కూడా స్క్రీనింగ్ పరీక్షలను చేయించుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ మహిళలకి సూచించారు. రొమ్ము క్యాన్సర్ గానీ యుటరస్ క్యాన్సర్ గానీ ఇది మహిళల్లో ఎక్కువ ఉంటాయి కాబట్టి అప్పుడప్పుడు చెకప్ చేయించుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ మహిళలకి సూచించారు..అనంతరం ఇంచార్జి కలెక్టర్ గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్న పిల్లలకి అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు.. అక్కడే ఏర్పాటు చేసిన అంగన్వాడి స్టాల్ ను పరిశీలించారు.. స్క్రీనింగ్ పరీక్షలకు సంబంధించిన వాటిని బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలను ఇంచార్జి కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారులు రామనాథం, డా.నరేష్,ఐసిడిఎస్ పిడి విజయ, డి ఎం హెచ్ ఓ డా. శాంతి కళా, డి సి హెచ్ ఎస్ డా.జాఫ్రుల్లా, డి ఐ ఓ డా.నాగప్రసాద్, కార్పొరేటర్ పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

# కారణజన్ముడు నరేంద్ర మోడీ

## భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్





కర్నూలు, సెప్టెంబర్ 17 (శ్రీచక్ర): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కారణజన్ముడని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. బుధవారం నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు స్థానిక గౌరీ గోపాల్ హాస్పిటల్ సర్కిల్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ తన రాజకీయ చతురతతో దేశాన్ని పురోగవృద్ధి దిశలో పయనింప చేస్తున్నారనీ అన్నారు. కష్టనష్టాలతో కొట్టి మిట్టాడుతున్న భారతదేశ ఆర్థిక వ్యవస్థను సరిదిద్ది ప్రపంచంలోనే నాలుగో స్థానానికి చేరుకునేలా కృషి చేశారని ఆయన కొనియాడారు. ఒకప్పుడు అగ్రరాజ్యం అమెరికా ఏమి చెప్పినా ఎదురు చెప్పేవారు లేకుండా తల ఊపే పరిస్థితి ఉండేదని, కానీ భారత ప్రధానిగా నరేంద్ర మోడీ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆ రోజులు పోయి స్వశక్తితో ఎవరినైనా ఎదిరించగలిగే స్థాయికి భారతదేశం ఎదిగిందని టీజీ అన్నారు. కరోనా కష్టకాలంలో దేశాన్ని అంతటిని ఒక తాటిపైకి తీసుకొచ్చి ఆ మహమ్మారి నుంచి భారతదేశాన్ని కాక ప్రపంచాన్ని అంతటినీ కాపాడిన వ్యక్తి మోడీ యేననీ అన్నారు. ప్రపంచ దేశాలన్నీ కరోనా మహమ్మారిని ఎదుర్కోవడానికి తలకిందులు అవుతుండగా మన దేశంలోనే వ్యాక్సిన్ తయారు చేయించి దానిని తొలిసారిగా తన మీదనే ప్రయోగించుకున్న అత్యంత ధైర్యవంతుడు ప్రధాని మోదీ అని ఆయన కొనియాడారు. దేశ హితం కోసం జన్మించిన కారణజన్ముడైన మోడీ 125 సంవత్సరాల పాటు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించి దేశానికి దశ దిశ నిర్దేశం చేయాలని టీజీ వెంకటేష్ కోరారు. అలాగే ఆయన వంద సంవత్సరాల దాకా రిటైర్మెంట్ గురించి కూడా ఆలోచించకూడదని అన్నారు. నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ ఆధ్వర్యంలో సమాజానికి ఉపయోగపడే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రక్తదాన శిబిరం సందర్భంగా రక్తదానం చేసిన దాతలందర్నీ టీజీ వెంకటేష్ అభినందించారు. ఈ శిబిరంలోనే డాక్టర్ కొట్టే చెన్నయ్య రచించిన జాతీయ స్థాయిలో పద్మ అవార్డులు అందుకున్న వారి చరిత్రను తెలియజేస్తూ అనంత పద్మ కుసుమాలు అన్న పుస్తకాన్ని టీజీ వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలంకి రామస్వామి, మాధవిలత తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు ఇబ్బంది లేకుండా వెండర్ జోన్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, సెప్టెంబర్ 17 (శ్రీచక్ర): నగరంలోని చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెండర్ జోన్లను ఏర్పాటు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ వెల్లడించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పాలకవర్గ సర్వసభ్య సమావేశంలో నగరంలోని 127 ప్రాంతాలను మూడు జోన్లుగా విభజించిన తీర్మానాన్ని కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. స్మార్ట్ సిటీలో భాగంగా అశోక్‌నగర్‌లో 40, బిర్లా కాంపౌండ్‌లో 10 షాపుల ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. పీఎం స్వానిధి పథకానికి సంబంధించి కొత్త మార్గదర్శకాల ప్రకారం రుణ పరిమితిని పెంచినట్లు తెలిపారు. తొలి విడత రూ.10 వేలను రూ.15 వేలుగా, రెండో విడత రూ.20 వేలను రూ.25 వేలుగా పెంచారని, మూడో విడత రూ.50 వేలు యథావిధిగా కొనసాగుతుందని వివరించారు. వెండర్ జోన్లలో కొత్త షాపుల ఏర్పాటుకు ఆసక్తి ఉన్న వ్యాపారులు దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం బాలా భవన్‌లోని మెప్మా కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ పరమేష్, సిఎంఎం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో హైకోర్టును వెంటనే ఏర్పాటు చేయాలి

కర్నూల్ లీగల్, సెప్టెంబర్ 16 (శ్రీ చక్ర): కర్నూల్ లో రాష్ట్ర హైకోర్టును వెంటనే ఏర్పాటు చేయాలని కర్నూల్ హైకోర్టు సాధన సమితి నాయకులు రామాంజనేయులు, నరసింహులు, కృష్ణమూర్తిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలు హైకోర్టు సాధన సమితి (ఐఈటూా) ఆధ్వర్యంలో మంగళవారం కర్నూలు జిల్లా కోర్ట్ న్యాయదేవత విగ్రహం నుండి న్యాయవాదుల బైక్ ర్యాలీ మొదలై అంబేద్కర్ విగ్రహం, కొండారెడ్డి బురుజు, కిడ్స్ వరల్డ్, రాజవిహార్ సెంటర్ మీదుగా కలెక్టరేట్ కు చేరుకొని గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం కర్నూల్ లో హైకోర్టు ఏర్పాటుకు జిల్లా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. అధికార పార్టీ జిల్లా ఎమ్మెల్యేలు క్యాబినెట్లో ఆమోదించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైకోర్టు సాధన ఉద్యమానికి ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. హైకోర్టు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు కర్నూలు జిల్లా కోర్టు ఎదుట న్యాయవాదుల నిరసన కర్నూల్ లీగల్, సెప్టెంబర్ 17 (శ్రీ చక్ర): కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ కర్నూలు హైకోర్టు సాధన సమితి (ఐఈటూా) ఆధ్వర్యంలో బుధవారం కర్నూలు జిల్లా కోర్టు ఎదుట నిరసన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు సాధన సమితి నాయకులు సీనియర్ న్యాయవాదులు ఎం ఆర్. కృష్ణ,, చంద్రుడు మాట్లాడుతూ కర్నూలులో హైకోర్టు ఏర్పాటు ఉద్యమానికి వైకాపా లీగల్ సెల్, జనసేన లీగల్ సెల్, బిజెపి లీగల్ సేల్ నాయకులు టిడిపి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సాధన సమితి నాయకులు న్యాయవాదులు నరసింహులు, రామాంజనేయులు, కృష్ణమూర్తి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 22 నుంచి విజయదశమి మహోత్సవాలు

## ప్రముఖ జ్యోతిష్య పండితులు శ్రీ రామమూర్తి సిద్ధాంతి





ఇంజరం, సెప్టెంబర్ 17 (శ్రీచక్ర): స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆశ్వీజశుద్ధ పాడ్యమిఅనగా ఈ నెల 22 సోమవారం నుండి ఆశ్వీయుజ శుద్ధ విజయదశమి 2వ తేదీ గురువారం వరకువరకు ఇంజరం గ్రామంలోశ్రీశ్రీశ్రీ లక్ష్మీ గణపతి గురు దత్తాత్రేయ సాయి దాసాంజనేయ మందిరము నందు శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి నవరాత్రి సేవా మహోత్సవములు ఘనంగా నిర్వహించ నున్నట్లు సాయి దాసాంజనేయ మందిరము చైర్మన్, ప్రముఖ జ్యోతిష్య పండితులు శ్రీ రామ మూర్తి సిద్ధాంతి తెలిపారు. యావన్మంది భక్త మహాశయులు అమ్మవారిసేవా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి సర్వవిధములా సహకరించి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి కృపను పొందగోరుచున్నాము. కార్యక్రమములు 22 న సోమవారం ఉదయం 10:19 నిమిషములకు కలశస్థాపనప్రతిరోజు ఉభయ సంధ్యలలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పుష్పార్చనఅర్చన, అభిషేకకుంకుమార్చన, నీరాజన మంత్రపుష్పములుతీర్థ ప్రసాద వితరణజరుగుతుందన్నారు. 1 న మహార్నవమి బుధవారంసాయంత్రం విశిష్ట కుంకుమార్చన దీప సేవ జరుగును2 న విజయదశమి గురువారం కలశో ద్వాసనఅదే రోజు సాయంత్రం శమీపూజ జరుగును. భక్త మహాశయులు తమ గోత్ర నామములతో అర్చన సేవాదులు జరిపించుకొనిఅమ్మవారి ప్రసాదం స్వీకరించ కోరుచున్నాము

# హసన్ బాధలో సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో మోడీ పుట్టినరోజు వేడుకలు..





రామచంద్రపురం, సెప్టెంబర్ 16 (శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో మండల బిజెపి సేవా పక్వాడ కన్వీనర్, సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించు కొని సేవా పక్వాడ కార్యక్రమాలలో భాగంగా సంక్షేమ బాలుర వసతి గృహం, గ్రామ ఆరోగ్య కేంద్రం వద్ద స్వచ్ఛత అభియాన్ నిర్వహించి మొక్కల ను నాటడం జరిగింది. సర్పంచ్ పంచాయతీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మోడీకి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ద్రాక్షారామంలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు.




రామచంద్రపురం, సెప్టెంబర్ 16 (శ్రీచక్ర) ప్రధాని మోదీ జన్మిదినాన్నీ పురస్కరించుకొని రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో మండల బిజెపి అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ, మండల బిజెపి సేవా పక్వాడ కన్వీనర్ హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ద్రాక్షారామ బోస్ సెంటర్లో బిజెపి కూటమి నాయకులు కేక్ కట్ చేసి మోడీకి శుభాకాంక్షలు తెలిపారు.ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పళ్ళు బిజెపి నేతలు పళ్ళు పంచారు.వైద్య కేంద్రంలోను, బోస్ బొమ్మ సెంటర్లో స్వచ్ఛత అభియాన్, మొక్కలు నాటడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కర్రి చిట్టిబాబు, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాద్రేవు వెంకటరావు,గంగవరం బిజెపి అధ్యక్షులు చందు,గుర్రాల సత్యనారాయణ, పెయ్యల రాంబాబు, సలాది రామకృష్ణ, సతీష్ నాయుడు, బుల్లిబాబు, తదితర బిజెపి నాయకులు, టీడీపీ నాయకులు చింతపల్లి వీరభద్రరావు, టీడీపీ మండల అధ్యక్షులు కె. శ్రీను, జనసేన నాయకులు ద్రాక్షారామ పి ఏ సి ఎస్ అధ్యక్షులు ముప్పనవల్లి గణేష్, ఆళ్ళ బుజ్జి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



# సెంట్రల్ జైలులో ఉన్న పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని పరామర్శించిన కాటసాని రామ భూపాల్ రెడ్డి





రాజమండ్రి, సెప్టెంబర్ 17 (శ్రీచక్ర): రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో కూటమి ప్రభుత్వపు అక్రమ కేసులో జైలులో ఉన్న రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో పాణ్యం మాజీ శాసనసభ్యులు మరియు నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటసాని రామ్ భూపాల్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, రాజోలు మాజీ శాసనసభ్యులు గొల్లపల్లి సూర్యారావు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజాగారులు బుధవారం ములాఖాత్ అయ్యారు. కాటసాని మీడియాతో మాట్లాడుతూమహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నాలుగు మూల స్తంభాలపై ప్రజాస్వామ్యం కోసం రాజ్యాంగం రచించారు. రాష్ట్రంలో చంద్రబాబును ప్రశ్నించే వారిని లక్ష్యంగా చేసుకోవడం,కేసులు పెట్టడం, జైలులో నిర్బంధించడం, తన అనుకూల మీడియా ద్వారా దుష్ప్రచారం చేయడం వంటి నాలుగు వ్యవస్థలను ఏర్పాటు చేసుకొని, నారావారి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడు.కూటమి పాలనలో ఇబ్బందులు పడుతున్నామని బాధ వ్యక్తం చేసినా, కేసులు పెడుతున్న పరిస్థితులు. పెద్దిరెడ్డి కుటుంబం రాష్ట్రంలో హుందాతనాన్నికి మారుపేరుగా నిలిచారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నాకు 40ఏళ్ల నుండి మంచి మిత్రుడు. చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలంగా నిలిచిన కుటుంబం పెద్దిరెడ్డి కుటుంబం. మిథున్ రెడ్డిని జైలులో పెట్టి పైశాచిక ఆనందం పొందాలని చంద్రబాబు చూస్తున్నాడు.మిథున్ రెడ్డి చిత్తూరు, రాయసీమ జిల్లాలకే పరిమితం కాకుండా నెల్లూరు జిల్లాలో రీజనల్ కో ఆర్డినేటర్ గా, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అడుగుల్లో నడుస్తున్న యువ నాయకుడు.మిథున్ రెడ్డి ఎక్కడా కూడా ధైర్యాన్ని కోల్పోలేదు. మిథున్ ఆత్మస్థైర్యాన్ని చూసి చంద్రబాబు ఇబ్బంది పడుతున్నాడు. మిథున్ రెడ్డి ఈ తప్పుడు కేసుల నుండి కడిగిన ముత్యంలా బయటకు వస్తారు.1995 లో ఎన్టీఆర్ ని వెన్నుపోటు పొడిచి, అడ్డదారిలో అందలం ఎక్కిన చంద్రబాబు ఈ రోజు రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి కేసులు సృష్టిస్తున్నాడు. రాష్ట్రంలో చంద్రబాబు పాలనలో అనేక నేరాలు, ఘోరాలు జరుగుతున్నాయి. గర్జించే సింహం కన్న, గాయపడిన సింహం ప్రమాదకరమని చంద్రబాబు గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్యంలో కేసులు పెడుతాం, జైళ్లకు పంపుతాం, అరెస్టులు చేసి భయపెడుతాం ఆలోచనను తండ్రీకొడుకులు విరమించుకోవాలి. జైలులో పెట్టి మా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి, ఆనందిద్దాం అన్న శాడిజానికి చంద్రబాబు స్వస్తి పలకాలి. జైలులో పెట్టినంత మాత్రాన మా లక్ష్యం నీరుకారదు. జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేసుకునే వరకు మమ్మల్ని ఆపలేరు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడైనా రైతులు యూరియా కోసం, విత్తనాల కోసం రోడ్డు ఎక్కిన పరిస్థితులు ఏర్పడ్డాయా చంద్రబాబు తెచ్చిన లక్షల టన్నుల యూరియా రైతులకు అందకుండా ఏమైంది! 50 శాతం కంటే ఎక్కువ యూరియా ప్రయివేట్ వ్యాపారులకు వ్యవసాయ మంత్రి ఎందుకు ఇచ్చాడు, దొడ్డిదారి ద్వారా యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలించలేదా? 270/- రూపాయల యూరియా బస్తా, బ్లాక్ మార్కెట్ లో 600 నుండి 700 రూపాయలకు కూడా రైతులకు దొరకని పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయి. యూరియా బ్లాక్ లో అమ్ముకోవడానికి 250 కోట్ల రూపాయలు చేతులు మారాయి! వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేల కోట్లు వెచ్చించి, రైతు భరోసా కేంద్రాలు లాంటి వ్యవస్థలను ఏర్పాటు చేస్తే, చంద్రబాబు ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసింది. యూరియా ద్వారా క్యాన్సర్ వస్తుందంటూనే, లక్షల టన్నుల యూరియా తెచ్చామని రెండు కళ్ల సిద్ధాంతాన్ని చంద్రబాబు అవలంభిస్తున్నాడు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలేక, ఎరువులు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. చంద్రబాబు గద్దెనెక్కితే రైతులకు అరిష్టం. చంద్రబాబు రైతు వ్యతిరేకి. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే, చంద్రబాబు వాటిని ప్రవేటీకరణ చేయడం దారుణం. కమీషన్ల కోసం కక్కుర్తిపడి, మెడికల్ కాలేజీల విషయంలో చంద్రబాబు మాట్లాడటం, పేద విద్యార్థులకు వైద్య విద్య అభ్యసించకుండా దూరం చేయడమే. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆలోచనను చంద్రబాబు వెనుకకు తీసుకోవాలి.లేని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు మెడలు వంచేందుకు, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాటం చేస్తాం. రాష్ట్రంలో జమిలి ఎన్నికలు జరిగినా, ఎప్పుడు ఎన్నికలు జరిగినా చంద్రబాబును, కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు మట్టి కరిపించడం ఖాయం. జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టి మరలా ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలందరూ ఆశతో వేచిచూస్తున్నారు.

# చేదువాడలో ఘనంగా ప్రదాని పుట్టినరోజు వేడుకలు

## కొబ్బరి మొక్కలు పంపిణి చేసిన బిజెపి శ్రేణులు





కాజులూరు, సెప్టెంబర్ 17(శ్రీచక్ర)భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు, సేవా పక్షోత్సవాలు కార్యక్రమం చేయువాడు గ్రామంలో బిజెపి శ్రేణులు ఘనంగా ప్రారంభోత్సవం చేశారు, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే జరుగనున్న కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో చేదువాడ గ్రామంలో కొబ్బరి మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవ పక్వాడా జిల్లా కన్వీనర్ సలాది వీరబాబు మండల కన్వీనర్ పోలిశెట్టి శ్రీనివాస్ హాజరయ్యారు. మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పలు కార్యక్రమాల గురించి వివరించారు. మోడీ జన్మదిన పురస్కరించుకుని 15 రోజులపాటు ప్రజలకు సేవ చేయడం ద్వారా శుభాకాంక్షలు తెలియజేయాలని పార్టీ చూచనలుమేరకు ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు, జిల్లా కన్వీనర్ సలాది వీరబాబు మాట్లాడుతూ స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్, కార్యక్రమాలు వైద్య అధికారుల ద్వారా అన్ని గ్రామాల్లోనూ ఈ 15 రోజులు పాటు జరుగుతాయని ముఖ్యంగా మహిళలకు సంబంధించి పరీక్షలు, ఉచిత మందులు ఇవ్వనున్నారని, ఆరోగ్య పరీక్షలు కూడా చేయనున్నారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ పైడికొండల రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టిరామకృష్ణ, నిమ్మన రాజేష్,, సేవా పక్వాడ కో కన్వీనర్ జక్కా శ్రీనివాస్, గుండారపు శ్రీను, సాయి తలాటం అమ్మాజీ, రెడ్డి సత్యనారాయణ, రెడ్డి సత్తిబాబు, కూటమి నాయకులు గుబ్బల నాగేంద్ర పెంకె విష్ణుమూర్తి, పెంకే నరేంద్ర కుమార్, వాసంశెట్టి చినబాబు రెడ్డి శేషగిరిరావు, అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాజులూరులో కాదు అడవిలో బ్రతుకుతున్నాం: జేఏసీ నేత రంగా

**కుయ్యేరు- గొల్లపాలెం రోడ్డు కోసం వంటావార్పు**
**జెఏసి ఆధ్వర్యంలో ఆందోళన**
**నేతలు తలరాతల మార్చిన చరిత్ర కాజులూరుకు ఉంది**
**కూటమి ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం బస్సులు కాజులూరుకు లేదు**
**దశలవారీగా ఉద్యమం ఉధృతం చేస్తాం**










కాజులూరు, సెప్టెంబర్ 17 ( శ్రీచక్ర)మేము కాజులూరులో లేవనే ఊహల్లో ఉన్నామని ఎక్కడో అడవిలో బ్రతుకుతున్నట్లు గత పది సంవత్సరాలుగా జీవిస్తున్నామని జేఏసీ నేత వంగ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కుయ్యేరు -గొల్లపాలెం రహదారి నిర్మాణాసుల అలసత్వంపై జేఏసీ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం చేపట్టారు.రోడ్డుపైనే వంటావార్పు నిర్వహించి ఆందోళన చేపట్టారు. రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలంకుయ్యేరు-గొల్లపాలెం రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. 13 కిలోమీటర్ల దూరం గల ఈరహదారి నిర్మాణం పూర్తి చేయాలని ఎన్నిసార్లు మొరపెడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన కారులు గగ్గోలు పెట్టారు.ప్రజాప్రతినిధులు సైతం రోడ్డు నిర్మాణంకోసం హమిఇచ్చినా నెరవేర్చకుండా కాలయాపన చేయడంతో ఆందో ద్వారా తమ నిరసనను తెలియజేశారు . దీంతో మండలంలో పలువురు జేఏసీగా ఏర్పడి ఉద్యమం చేపట్టారు. ఈ మేరకు బుధవారం ఉదయం నుంచి కాజులూరు కూడలి వద్ద వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు వంగా శ్రీనివాస్ (రంగా) మాట్లాడుతూ మండలానికి ప్రధాన కూడలి అయిన కాజులూరుకు ఈ రహదారి నిర్మాణం పట్ల ఇటు రాజకీయనాయకులు అధికారులు నిర్లక్ష్యంతో వదిలేసారని అన్నారు. మేము ఎక్కడో అడుగులో బ్రతికినట్లు ఉందని అడవిలో సైతం సరైన రహదారిలో ఉన్నాయని తమ గ్రామానికి రహదారి లేకపోవడం చుట్టుపట్ట చుట్టుపట్ల 26 గ్రామాల ప్రజల చేసుకున్న పాపం ఏంటని ప్రశ్నించారు. వంట వార్పుతో కార్యక్రమం ఆగదని ఇప్పటికైనా రహదారి నిర్మాణ పనులు ప్రారంభించక పోతే నాడు కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభం రహదారి కోసం అడ్డుగోడ ఎలా కట్టించారో అదే రీతిలో ఇక్కడ కూడా కట్టించేందుకు వెనుకాడబోమని రంగ ఆవేశపూరితంగా మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మహిళా మండలి కోసం ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టిందని ఆ పథకానికి కాజులూరు మండల పరిసర ప్రాంత లకు చెందిన మహిళ మణులు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు కాజులూరు అంటే భయపడుతున్నారని ఈ రహదారి కోసమే ప్రధానంగా రావడం లేదని అని పేర్కొన్నారు. మరో సభ్యులు శీల గ్రామానికి చెందిన నానాజీ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టి ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటికే పూర్తిగా అవడం పోవడంతో నిత్యం ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని అనేక సందర్భాల్లో యాక్సిడెంట్లు కారణంగా కాళ్ళు చేతులు విరగట్టుకుని అవిటివారిలా జీవించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో సభ్యుడు తమ్మయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోనే కాజులూరుకు మంచి చరిత్ర ఉందని ఇక్కడి నుండి ఏ ఉద్యమం చేపట్టినా గతంలో మంచి ఫలితాలు వచ్చాయని రాజకీయంగా పలువురు తలరాతలుసైతం మార్చిన ఘన కాజులూరుకు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే అందరూ ఒకే తాటిపై ఉండే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొవాలని తమ్మయ్య ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తక్షణమే రహదారి నిర్మాణం పనులు చేపట్టాలని ఈసందర్భంగా ఆందోళన కారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులతో పాటు గ్రామాల చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.ఈఆందోళన విషయం ముందే తెలుసుకున్న గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్ తన సిబ్బందితో నీళ్ళుపహారా కాస్తూ ఇక్కడ రహదారి చోదకులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడగలిగారు.



# టీడీపీకి దూరంగా... కూటమికి దగ్గరగా

## కమలంలోకి నేతలు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 17, ఎమ్మెల్సీ పదవులకు రాజీనామాలు చేసిన వారిని తెలుగుదేశం పార్టీ దగ్గర చేర్చుకోవడం లేదు. కొందరు కీలక నేతలను మాత్రమే పార్టీలోకి తీసుకునేందుకు అనుమతిస్తున్నారు తప్పించి అందరినీ చేర్చుకోవాలన్న ఉద్దేశ్యంలో లేదు. వైసీపీలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీపైన, పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, లోకేశ్ లపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన ఎమ్మెల్సీలకు మాత్రం టీడీపీ నో ఎంట్రీ బోర్డు పెట్టేసింది. అయితే తిరిగి వారు వైసీపీ గూటికి వెళ్లకుండా టీడీపీ ప్రత్యామ్నాయ మార్గాన్ని వారికి సూచించినట్లు కనపడుతుంది. తెలుగుదేశం పార్టీ చేర్చుకోని ఎమ్మెల్సీలను బీజేపీలో చేర్చుతున్నట్లు నయా ట్రెండ్ కు తెరలేపినట్లు కనిపిస్తుంది. బీజేపీ కూడా పెద్దగా ఆలోచించకుండానే పార్టీ కండువా కప్పేస్తుంది.. వైసీపీ అధికారం కోల్పోయిన వెంటనే టీడీపీలో చేరి తిరిగి పెద్దల సభలో స్థానం పొందడానికి రాజ్యసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. అయితే ఎమ్మెల్సీ రాజీనామాలను మాత్రం శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు ఆమోదించలేదు. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారు. కానీ ఇంత వరకు ఛైర్మన్ మాత్రం వారి రాజీనామాల విషయంలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాజీనామాలు ఆమోదించి ఆ స్థానాలకు తిరిగి ఎన్నికలు జరిగితే అవి ఖచ్చితంగా కూటమి ప్రభుత్వం ఖాతాలో పడతాయి. అందులో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే శాసనసభలో వైసీపీ సభ్యుల సంఖ్ పడకొండు మాత్రమే కావడంతో ఖాళీ అయ్యే ప్రతి స్థానం కూటమి ఖాతాలోకే వెళుతుంది. ఈ సమయంలో శాసనమండలి డిప్యూటీ ఛైర్ పర్సన్ జకియా ఖానమ్ ఎమ్మెల్సీకి, వైసీపీకి రాజీనామా చేశారు. జిల్లాలో అనేక మంది నేతలున్నప్పటికీ నాడు మైనారిటీ వర్గమని భావించి జకియా ఖానమ్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడమే కాకుండా ఆమెకు డిప్యూటీ ఛైర్ పర్సన్ పదవిని కేటాయించారు. 2020లో జకియాఖానమ్ ను ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. వచ్చే ఏడాది ఈ పదవి ఖాళీ కానుంది. అయితే జకియా ఖానమ్ తిరుమల దర్శనాల విషయంలో వివాదంలో చిక్కుకోవడంతో టీడీపీ, జనసేన పార్టీలు దూరం పెట్టాయి. దీంతో జకియా ఖానమ్ కూటమి పార్టీలోని మిత్రపక్షమైన బీజేపీలో చేరారు. ఆమెకు రాష్ట్ర బీజేపీ నేతలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే తాజాగా మరో రాజీనామా చేసిన వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత బీజేపీలో చేరారు. జేపీ నడ్డా సమక్షంలో పోతుల దంపతులు బీజేపీలో చేరడం ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది. ఎమ్మెల్యే కోటాలో గెలిచిన పోతుల సునీత రాజీనామా చేసి టీడీపీలో చేరాలని భావించినప్పటికీ ఆమె చేరికకు తెలుగుదేశం పార్టీ నేతలే అడ్డుపడ్డారు. పార్టీ అధినేతపై చేసిన విమర్శలతో ఆమెను పార్టీలో చేర్చుకుంటే తప్పుడు సంకేతాలు వెళతాయని భావించిన టీడీపీ నాయకత్వం పోతుల సునీత చేరికకు బ్రేక్ వేసింది. దీంతో ఆమె కూటమిలోని బీజేపీలో చేరారు. 2017లో తొలిసారి టీడీపీ ఎమ్మెల్సీగా గెలిచినా 2019 ఎన్నికల్లో టీడీపీ ఓటమి పాలయిన తర్వాత వైసీపీలో చేరారు. ఇప్పుడు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరాలని ప్రయత్నించి విఫలమై బీజేపీలో చేరారు.

# కాక రేపుతున్న కోవర్టు రాజకీయాలు

కాకినాడ, సెప్టెంబర్ 17, శెట్టిబలిజ సమాజిక వర్గానికి జారీ చేసే కుల ధృవీకరణ పత్రాల్లో గౌడ్ శెట్టిబలిజ పేరున పత్రాలు జారీ అవుతుండడంపై వైసీపీకి చెందిన శెట్టిబలిజ నేతలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని ప్రచారం జరుగుతున్న నాటి నుంచి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాజుకున్న రగడ నానాటికీ ముదురుతోంది. ఇది టీడీపీ, వైసీపీ శెట్టి బలిజ నాయకుల్లో మరింత మాటల యుద్ధం కొనసాగుతోంది. చినికి చినికి గాలివానలా మారి ఇప్పుడు టీడీపీలోనే నిప్పును రాజేసింది. అది ఎంతలా అంటే ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్ వైసీపీ కోవర్టుగా మారి సొంత పార్టీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుపై విజిలెన్స్ కమిటీకు ఫిర్యాదు చేశారని, వైసీపీ నేత ఆరోపణలు చేయడం మరింత అగ్గి రాజేసింది. ఇటీవల శెట్టిబలిజ సామాజిక వర్గీయులకు కుల ధృవీకరణ పత్రాల్లో శెట్టిబలిజ అని కాకుండా గౌడ్ శెట్టిబలిజ అని రావడంతో ఆ సామాజిక వర్గానికి చెందిన అమలాపురానికి చెందిన వైసీపీ నేతలు కోనసీమ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో అక్కడున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కూడా దీనిపై స్పందించి ఇది ముమ్మాటికీ శెట్టిబలిజలను ఓసీలోకి మార్చే కుట్ర అని విమర్శించారు. అధికార పార్టీలో ఉన్న మంత్రి వాసంశెట్టి సుభాష్ శెట్టిబలిజ అయి ఉండి అవగాహన లేకుండా ఉన్నారా అంటూ ప్రశ్నించారు. దీనికి కౌంటర్‌గా మాట్లాడిన మంత్రి సుభాష్ మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.. నువ్వు ఒక జోకర్‌లా మాట్లాడుతున్నావని, చిర్ల జగ్గిరెడ్డివి కాదు నువ్వు చీరల జగ్గిరెడ్డి అంటూ వ్యాఖ్యలు చేయడంతో వివాదం మరింత ముదిరింది. దీనికి కౌంటర్‌గా అమలాపురం చిర్ల జగ్గిరెడ్డితోపాటు పట్టణ వైసీపీ శెట్టిబలిజ నాయకులు వేర్వేరుగా ప్రెస్‌మీట్లు పెట్టి మండిపడ్డారు. ఈ సమావేశంలో వైసీపీ నేత, మంత్రి సామాజిక వర్గానికి చెందిన సంసాని నాని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. టీడీపీ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా అమలాపురం పట్టణ వైసీపీ నేత సంసాని బులినాని చేసిన వ్యాఖ్యలు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. మంత్రిగా ఉన్న టీడీపీ నేత వాసంశెట్టి సుభాష్ వైసీపీ కోవర్టు అని, నీ పార్టీకి చెందిన అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తులు ఆనందరావుపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయించావని ఆరోపించారు. సొంత పార్టీ ఎమ్మెల్యే పైనే మంత్రి సుభాష్ విజిలెన్స్ కంప్లైంట్ ఇవ్వడం సిగ్గుచేటన్నారు. మంత్రి సుభాష్ వ్యవహార శైలి వల్ల బీసీ సామాజిక వర్గం ఇతర సామాజిక వర్గాలతో సంబంధాలు దెబ్బతింటున్నాయని, అవగాహన రాహిత్యంతో వ్యవహరిస్తూ సొంత సామాజిక వర్గానికి అందర్నీ దూరం చేస్తున్నారన్నారని మండిపడ్డారు. గతంలో ఎంతో మంది శెట్టిబలిజ సామాజికవర్గం నుంచి మంత్రులుగా పనిచేశారని, అయితే వారు చాలా హుందాగా వ్యవహరించేవారని, నువ్వు అయితే దిగజారి ప్రవర్తిస్తున్నావని దుయ్యబట్టారు. అమలాపురానికి చెందిన మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి తొలిసారిగా గెలవడమే కాదు.. సామాజిక సమీకరణాల్లో ఏకంగా మంత్రి పదవిని సొంతం చేసుకున్నారు. అమలాపురం నియోజకవర్గం నుంచి రెండో సారి ఎమ్మెల్యే అయిన అయితాబత్తుల ఆనందరావు మంత్రి పదవి ఆశించారు కానీ ఆయనకు దక్కలేదు.. దీనిపై కొంత అసంతృప్తిలో ఉన్న ఆనందరావు, మంత్రి సుభాష్‌ల మధ్య పెద్దగా సత్సంబంధాలు లేవనే చెప్పవచ్చు. తన నియోజకవర్గంలో కొన్ని వ్యవహారాల్లో మంత్రి సుభాష్ పెత్తనం కొనసాగుతోందని ఎమ్మెల్యే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని వినిపిస్తోంది. అయితే మంత్రి సుభాష్ దీనిని పలుస్లార్లు కొట్టిపడేశారు. అమలాపురం మున్సిపాలిటీలో జరుగుతోన్న అభివృద్ధి పనులకు సంబందించి మాత్రం ఎమ్మెల్యే వర్గీయులకు, మంత్రి సుభాష్ వర్గీయులకు మధ్య అంతర్గత పోరు మాత్రం నడుస్తోందంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే అవినీతికి పాల్పడుతున్నాడంటూ కొంత మంది విజిలెన్స్ కు కంప్లైంట్ చేయడం వెనుక మంత్రి ఉన్నారని, దీనికి బలం చేకూరేలా వైసీపీ నేత తాజాగా సొంత పార్టీకి చెందిన ఎమ్మెల్యేపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయించాడన్న ఆరోపణలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అయితే ఈ ఎపిసోడ్‌లో టీడీపీ ఎమ్మెల్యే అయితాబత్తులు ఆనందరావు సైలెంట్‌గా ఉండడం గమనార్హం..

# అసెంబ్లీకి వైసీపీ ఎమ్మెల్యేలు


విజయవాడ, సెప్టెంబర్ 17, ప్రజాస్వామ్యంలో అసెంబ్లీని రాజకీయ కారణాలతో బహిష్కరించిన పార్టీగా ప్రజల్లో ఛీత్కారాలను ఎదుర్కొంటున్న వైసీపీ.. తమపై ప్రజాగ్రహం వెల్లువెత్తే అవకాశాలను గుర్తించినట్లుగా కనిపిస్తోంది. రాజ్యాంగం ప్రకారం ప్రజా ప్రతినిధి పని.. అసెంబ్లీకి హాజరై.. చట్టాలు చేయడంలో పాలు పంచుకోవడం.. తమ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించడమే. బయట దందాలు చేసుకుంటామని.. రాజకీయాలు చేయడానికి ఎమ్మెల్యే పదవి అవసరం లేదు. బాధ్యతలు నిర్వహిస్తేనే పదవి ఉంటుంది. ఇప్పటి వరకూ వైసీపీ ఎమ్మెల్యేల్లా ఎవరూ వ్యవహరించలేదు. ఇది వైపరీత్యం కిందకే వస్తుంది. అందుకే ప్రజలు కూడా వీరి గురించి ఆలోచించాల్సిన పరిస్థితిలో పడ్డారు. జగన్ మోహన్ రెడ్డి తనకు అనుకూల మీడియాతో సమావేశం పెట్టినా.. వారు కూడా అసెంబ్లీకి ఎందుకు వెళ్లరని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఓ జాతీయ మీడియాకు చెందిన రిపోర్టర్ ఇదే ప్రశ్న అడిగారు. ఇక్కడ ప్రెస్మీట్లు పెట్టి గంటల తరబడి మాట్లాడే బదులు ఆ చెప్పేదేదో అసెంబ్లీకే వెళ్లి చెప్పవచ్చు కదా అని అడిగితే జగన్ సమాధానం చెప్పడానికి ఇబ్బంది పడ్డారు. జాతీయ మీడియాలోనూ ఆయన వ్యవహారశైలి, చేస్తున్న రాజకీయంపై చర్చ జరుగుతోంది. ప్రజాస్వామ్యంపై ఏ మాత్రం నమ్మకం లేని ఆయన రాజకీయాలపై విమర్శలు వస్తున్నాయిఅసెంబ్లీకి హాజరు కాని వాళ్లకు జీతభత్యాలు ఆపేయడం, అనర్హతా వేటు వేయడంపై సముచితమని.. ముఖ్యంగా.. సరైన కారణం లేకుండా.. చిన్నపిల్లల్లా చట్ట విరుద్ధమైన డిమాండ్లను పెట్టి.. అవి ఇస్తేనే వస్తామని మంకుపట్టు పట్టే రాజకీయ నేతలకు షాక్ ట్రీట్ మెంట్ అవసరమని భావిస్తున్నారు. భవిష్యత్ లో ఇలాంటివి పెరగకుండా ఉండాలంటే.. ఇప్పుడు ఇలాంటి తప్పుడు పనులు చేయుకండా శిక్షించాల్సిందేనన్న భావన ఉంది. అందులో భాగంగానే .. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఈ అంశాన్ని విస్తృతంగా చర్చల్లోకి పెడుతున్నారు. ప్రజల్లో కూడా వైసీపీ ఎమ్మెల్యేలు, జగన్ తీరుపై చర్చ జరుగుతోంది. గతంలో పార్టీల అధినేతలు అసెంబ్లీని బహిష్కరించారు కానీ మొత్తం ఎమ్మెల్యేలు కూడా వెళ్లవద్దని ఎవరూ నిర్ణయం తీసుకోలేదు. ఆ తరహాలోనే జగన్ కూడా.. ఇప్పుడు తన విధానం మార్చుకుని పార్టీ ఎమ్మెల్యేలను పంపించాలని.. తాను మాత్రం దూరంగా ఉండాలని అనుకుంటున్నారు. మాట్లాడే అవకాశం వస్తే తాము అసెంబ్లీకి వస్తామని ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఇప్పటికే మీడియాకు చెప్పారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ మాట్లాడే అవకాశం ఇస్తామని అంటున్నారు. వారు అసెంబ్లీకి వెళ్తేనే కదా మాట్లాడే అవకాశం ఇస్తారో లేదో తెలిసేది. అందుకే.. ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపాలని జగన్ ప్రాథమికంగా నిర్ణయించుకున్నట్లుగా చెబుతున్నారు.

# టీటీడీ కేంద్రంగా రాజుకున్న రాజకీయం

తిరుమల సెప్టెంబర్ 17,తిరుమల తిరుపతి దేవస్థానాలను రాజకీయాలు వదిలి పెట్టడం లేదు. తాజాగా మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అలిపిరి వద్ద ఓ విగ్రహం పడి ఉందని .. ఈ విగ్రహం చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైందవ ధర్మం పట్ల తీవ్ర నిరక్ష్యం జరిగిందన్నారు. తక్షణమే టీటీడీ ఛైర్మన్, పాలకమండలి రాజీనామా చేయాలని, సీఎం, డిప్యూటీ సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు. అలిపిరి ఓల్డ్ చెక్ పాయింట్ కారు పార్కింగ్ ఆ విగ్రహం ఉంది. టీటీడీ ఛైర్మన్ ఆరోపణలపై టీటీడీ బోర్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధపు, అసత్య ప్రచారాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ...తిరుమల పవిత్రత టీటీడీ ప్రతిష్ఠ దెబ్బతీస్తున్నారని టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగళూరు కి చెందిన ఓ భక్తుడు శనీశ్వరుడు విగ్రహం ఆర్డర్ ఇచ్చాడని.. శిల్పం తయారీలో లోపం రావడంతో.....ఆ రాతివిగ్రహం అక్కడ పడేశారని.. గత పదేళ్లుగా ఆ విగ్రహం ఆ ప్రాంతంలోనే ఉంది....నేడు కరుణాకర్ రెడ్డి ఆ విగ్రహాన్ని మహావిష్ణువు విగ్రహమని అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రక్కా ప్లాన్ ప్రకారం ఆ విగ్రహం చుట్టుప్రక్కల నిన్న రాత్రి మద్యంసీసాలు పడేసి... పనిగట్టుకొని టీటీడీపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. గతంలో శ్రీవారి ఆలయంలోని రాములవారి ఉత్సవవిగ్రహానికి వేలు విరిగిపోయింది ..మూడున్నర సంవత్సరాలు పట్టించుకున్న పాపానపోలేదు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాములవారి విగ్రహానికి ఆగమశాస్త్రం ప్రకారం మరమ్మత్తు చేశాన్నారు. స్వామివారి పట్ల ఇంత నిర్లక్ష్యం ఉన్న నువ్వా..? హిందుత్వం గురించి మాట్లాడేదని ప్రశ్నించారు. అసత్య ప్రచారాలు మానుకోకపోతే కఠిన చర్యలు తప్పవని మరో బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు హెచ్చరించారు. ఇంట్లో ఆచరించే మత విశ్వాసాలు వేరు...బయట రాజకీయ ఉనికి కోసం, ధనర్జాన కోసం హిందువుడిలా కరుణాకర్ రెడ్డి నటిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ ఉనికి కోసం, మీడియాలో కనిపించాలనే ఉద్దేశంతో....భూమన కరుణాకర్ రెడ్డి దిగజారిపోయారని మరో సభ్యుడు దివాకర్ రెడ్డి అన్నారు. టీటీడీ పై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవడం చాలా దారుణమనన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక...అసత్య ప్రచారాలతో హిందువుల మనోభావాలు దెబ్బతీయడమే పనిగట్టుకున్నారని.. మహావిష్ణువు విగ్రహానికి.... అసంపూర్ణమైన శనిభగవానుడి విగ్రహానికి తేడా తెలీదని విమర్శించారు. ఇలాగే ఉంటే.... కరుణాకర్ రెడ్డిని ప్రజలు తిరగబడి తరమికొట్టడం ఖామమని మరో సభ్యురాలు పనబాక లక్ష్మి విమర్శించారు. అలిపిరి సమీపంలో ఉన్న విగ్రహం శనేశ్వరుడిది అని 22 సంవత్సరాల నుండి అక్కడే ఉందని స్తపతి గురుస్వామి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. రాయచెరువు రోడ్డు లో తాము నివాసం ఉండగా విగ్రహం సిద్దం చేశామని.. ఆ విగ్రహం తయారు చేయమని ఆర్డర్ ఇచ్చిన ఆ దాత మరణించారు. ఆ స్థలం సరిపోకపోవడంతో అక్కడి నుంచి అలిపిరి మార్చామన్నారు. బాంబు దాడి ఘటన అనంతరం అక్కడి నుంచి ఖాళీ చేయించారని.. దీంతో చిన్న విగ్రహాలను తీసుకుని ఆ విగ్రహం అక్కడే వదిలేసి వెళ్లామని తెలిపారు. వైఖానస ఆగమ సత్రం తెలియని వాళ్ళు నాపై అసత్యాలు మాట్లాడుతు న్నారని భూమన ఆరోపిచారు. ఆది శనీశ్వర విగ్రహం అని చెప్తున్నారు. శంకు చక్రాలు ధరించిన విగ్రహం ఎలా శనీశ్వర విగ్రహము అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఆది శిల్పి చెక్కి పడేశారు అని నిరక్ష్యంగా పడేశారు నిరక్ష్యపు సమాధానం చెప్తున్నారని మండిపడ్డారు. నాపై తప్పుడు కేసు పెట్టి, జైల్లో వేసినా నేను చెప్తూనే ఉంటానన్నారు.

# వెయ్యి కళ్లతో రొయ్య రైతుల ఎదురు చూపు

ఏలూరు, సెప్టెంబర్ 17, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై విధించిన టారిఫ్‌లతో అత్యధికంగా నష్టపోతోంది ఆంధ్రప్రదేశ్ అక్వారంగమే. మంచి క్వాలిటీ రొయ్యల ఉత్పత్తిలో పేరుగాంచిన ఏపీ రైతులు.. తమ ఉత్పత్తులను అమెరికాకు ఎక్కువగా ఎగుమతి చేస్తూంటారు. ఇప్పుడు టారిఫ్‌ల కారణంగా ఆర్డర్లన్నీ రద్దు అవుతున్నాయి. దాదాపుగా రూ. 25వేల కోట్ల నష్టం జరుగుతుందని అంచనా. ఈ పరిస్థితిని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారు. టారిఫ్‌ల వల్ల నష్టపోతున్న పరిశ్రమలను ఆదుకునేందుకు ఓ పథకం తెచ్చే ఆలోచన చేస్తున్నామని కేంద్రం ఇప్పటికే ఓ ప్రకటన చేసింది. డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు ఆంధ్రప్రదేశ్‌లోని రొయ్యల ఎగుమతి పరిశ్రమకు దాదాపుగా రూ. 25,000 కోట్ల నష్టాన్ని కలిగిస్తున్నాయని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే సగానికిపైగా ఎగుమతి ఆర్డర్లు రద్దయ్యాయి. ఎగుమతి సంక్షోభం వల్ల ఆక్వా రైతులు తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం అమెరికా టారిఫ్‌లు 59.72 శాతానికి చేరాయి. ఇందులో ముందు ప్రకటించిన 25 శాతం మీద మరో 25 శాతం అదనపు టారిఫ్‌లు, 5.76 శాతం కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ, 3.96 శాతం యాంటీ-డంపింగ్ డ్యూటీలు ఉన్నాయి. ఈ టారిఫ్‌ల కారణంగా 200 కంటెయినర్లపై ఏకంగా రూ. 600 కోట్లు అదనపు పన్ను చెల్లించాల్సి వచ్చింది. అందుకే దిగుమతి దారులు ఆర్డర్లు క్యాన్సిల్ చేసుకుంటున్నారు. దేశం నుంచి ఎగుమతి అయ్యే రొయ్యలలో 80 శాతం, మెరైన్ ఎగుమతులలో 34 శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే వెళుతున్నాయి. రాష్ట్రంలో ఆక్వా పరిశ్రమపై ఆధారపడి 30 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. 2024-25లో 7.38 బిలియన్ల విలువైన సీఫుడ్ ఎగుమతులు జరిగాయి, ఇందులో 92 శాతం రొయ్యలు. మొత్తం ఎగుమతుల్లో అమెరికాకు 54 శాతం వెళ్తాయి. అందుకే ప్రభావం ఏపీపై తీవ్రంగా ఉందిటారిఫ్‌ల వల్ల అక్వా రైతులు , వారి కుటుంబాలు కష్టాల్లో పడ్డారని వారిని ఆదుకునేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అక్వా ఫీడ్ ధరను కేజీకి రూ. 9 తగ్గించింది. కొన్ని అంశాల్లో సబ్సిడీలను ప్రకటించింది. ఎగుమతిదారులు, అక్వా కంపెనీలకు బ్యాంకుల మద్దతు అవసరమని, రుణాలు, వడ్డీ రీపేమెంట్లకు 240 రోజుల మారటోరియం, వడ్డీ సబ్సిడీలు, ఫ్రోజన్ రొయ్య పై 5 శాతం జీఎస్టీ తాత్కాలిక మాఫీ వంటి చర్యలు చేపట్టాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరుతున్నారు. అలాగే అమెరికాపై మాత్రమే ఆధారపడకుండా ఇతర ఎగుమతి మార్కెట్లను విస్తరించడానికి ఐరోపా యూనియన్, సౌత్ కొరియా, సౌదీ అరేబియా, రష్యాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లు కుదుర్చుకోవాలని చంద్రబాబు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత సాయం చేసినా కేంద్ర జోక్యంతోనే సమస్య పరిష్కారం అవుతుందని చంద్రబాబు భావిస్తున్నారు. భారత్ కు పోటీగా ఈక్వెడార్.. సముద్ర ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి చేస్తోంది. ఈ దేశంపై ట్రంప్ పదిహేను శాతం పన్ను విధించారు. దాంతో పోలిస్తే భారత్ పై చాలా ఎక్కువ పన్నులు వేసినట్లే. భారత్, అమెరికా మధ్య ట్రేడ్ డీల్ కుదిరే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. అక్వారంగానికి మేలు చేసేలా.. డీల్ కుదిరితే..మంచిదే.. లేకపోతే ఆదుకునేందుకు గట్టి చర్యలు తీసుకోవాల్సిందేనని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి.



# భారంగా మారుతున్న వైఎస్ స్కీమ్స్

విజయవాడ, సెప్టెంబర్ 17, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు భారంగా మారినట్లు కనిపిస్తున్నాయి. అందుకే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ పథకాలకు నిధులను కేటాయించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004లో ముఖ్యమంత్రి బాధ్యతలను చేపట్టిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి తొలిసారిగా రైతులకు ఉచిత విద్యుత్తు ప్రవేశపెట్టారు. అలాగే సామాన్య ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించాలని ఆరోగ్యశ్రీని తెచ్చారు. పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించాలని ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాన్ని తెచ్చిపెట్టారు. 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉండటంతో పాటు వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించినా ఈ పథకాలను కొనసాగించారు. వీటికి నాటి ప్రభుత్వం నిధులను కేటాయించింది. కానీ ఆ తర్వాత రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయాయి. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులకు ఉచిత విద్యుత్తు మాత్రం కొనసాగిస్తూనే నేటి వరకూ కొనసాగిస్తున్నాయి. కానీ ఆరోగ్య శ్రీ పథకంతో పాటు ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాల విషయంలో మాత్రం 2014 నుంచి వచ్చిన ప్రభుత్వాలు వాటికి నిధులను విడుదల చేయడంలో జాప్యం చేస్తున్నాయి. అది ఏపీలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కావచ్చు. తెలంగాణలో నాటి బీఆర్ఎస్ కావచ్చు.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కావచ్చు.. నిధులను విడుదల చేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నాయి. పథకాల అమలులో లోపాలు ఉండవచ్చు. అవినీతి ఉండవచ్చు. కానీ ప్రజలకు ఉపయోగపడే పథకాలకు నిధులను విడుదల చేయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి ఆంధ్రప్రదేశ్ లో అయితే తాజాగా ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రభుత్వం ఎత్తివేసింది. ఎన్టీఆర్ ఆరోగ్య భరోసా కింద కొత్త పథకాన్ని తెచ్చింది. ఇది ప్రభుత్వంపై భారం పడకుండా కేవలం బీమా సంస్థలు చెల్లించేలా కొత్త పథకాన్ని ప్రారంభించారు. అయితే ఆరోగ్యశ్రీ బకాయిలను తమకు రెండు వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని, బీమా మొత్తం ఆ కంపెనీలకు ఎలా చెల్లిస్తారని ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యం ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. తమకు చెల్లించలేని స్థితిలో ఉన్న ప్రభుత్వం బీమా సంస్థలకు ఎలా ప్రీమియం చెల్లిస్తుందని నిలదీస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ వైద్య సేవలు నిలిచిపోయాయి. నిన్నటి నుంచి ఓపీ సేవలను ప్రయివేటు ఆసుపత్రులు బంద్ చేశాయి. వారంలోగా సమస్య పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశాయి. తెలంగాణలో ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యం కూడా ఇదే నిర్ణయం తీసుకుంది. నేటి నుంచి ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించింది. ఇప్పటికే తమకు బకాయిలున్న పధ్నాలుగు వందల కోట్ల రూపాయలను వెటనే చెల్లించాలని ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యం కోరుతుంది. ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో ఆరోగ్య శ్రీ సేవలను నేటి నుంచి బంద్ చేయాలని నిర్ణయించాయి. చర్చలు విఫలం కావడంతో... ప్రయివేటు ఆసుపత్రుల యాజామాన్యం ఆరోగ్య శ్రీ బకాయిలపై గత ఇరవై రోజులుగా చర్చలు జరుపుతుంది. అయితే చర్చలు కొలిక్కి రాలేదు. దీంతో ఈరోజు అర్ధరాత్రి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేయాలని ప్రయివేటు యాజమాన్యం నిర్ణయించింది. తెలంగాణలో మొత్తం 33 ఆసుపత్రులకు ఏడాదిగా బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని అసోసియేషన్ చెబుతుంది. ఫీజు రీఎంబర్స్ మెంట్ విషయంలోనూ రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో చెల్లించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారు. ఈ రెండు పథకాల్లో పెద్దయెత్తున అవినీతి జరుగుతుందని ప్రస్తుత ప్రభుత్వాలు భావిస్తున్నాయి. అవినీతి జరగకుండా, కరప్షన్ కు పాల్పడకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కానీ, నిధులు ఆపేస్తే సేవలు నిలిచిపోతే ఇబ్బంది పడేది ప్రజలు కదా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. లోపాలను సరిదిద్దలేని ప్రభుత్వం కొత్త పాలసీలను తీసుకు రావడం సరికాదంటున్నారు. అదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఫీజు రీఎంబర్స్ మెంట్ విషయంలో కొత్త నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇకపై ఈ నిధులను నేరుగా తల్లిదండ్రుల ఖాతాల్లో వేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అంతవరకూ ఓకే గాని.. పూర్తిగా పథకాలను నిలిపేస్తే ఇబ్బందులు పడేది ప్రజలు అన్నది గుర్తుంచుకోవాల్సి ఉంటుంది. ఎన్నికల సమయంలో విద్య, వైద్యం కోసం ఉపయోగపడే పథకాలను మాత్రం నీరుగార్చేలా చర్యలు తీసుకుంటున్నాయి.

# స్పోర్ట్స్ న్యూస్

## టీ-20 క్రికెట్‌లో టీమిండియా హవా.. వివిధ విభాగాల్లో నెంబర్ వన్‌లు మనవాళ్లే..




అంతర్జాతీయ టీ-20 క్రికెట్‌లో టీమిండియా ఆటగాళ్ల హవా కొనసాగుతోంది. తాజాగా ఆసియా కప్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ అదరగొట్టిన టీమిండియా ఆటగాళ్లు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపారు.అంతర్జాతీయ టీ-20 క్రికెట్‌లో టీమిండియా ఆటగాళ్ల హవా కొనసాగుతోంది. తాజాగా ఆసియా కప్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ అదరగొట్టిన టీమిండియా ఆటగాళ్లు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపారు . టీ-20 బ్యాటింగ్ విభాగంలో అభిషేక్ శర్మ, ఆల్‌రౌండర్ విభాగంలో హార్దిక్ పాండ్యా ఇప్పటికే అగ్రస్థానంలో కొనసాగుతుండగా, తాజాగా బౌలింగ్ విభాగంలో కూడా భారతీయ ఆటగాడే నెంబర్ వన్ స్థానానికి చేరుకున్నాడు.తాజాగా ఐసీసీ అంతర్జాతీయ టీ20 ర్యాంకింగ్స్ ప్రకటించింది. బౌలింగ్ విభాగంలో టీమిండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఈ ఏడాదంతా వరుణ్ నిలకడగా వికెట్లు పడగొట్టాడు. దీంతో వరుణ్ నెంబర్ వన్ టీ20 బౌలర్‌గా అవతరించాడు. వరుణ్ కంటే ముందు జస్ప్రీత్ బుమ్రా, రవి బిష్ణోయ్ మాత్రమే అంతర్జాతీయ టీ20ల్లో అగ్రస్థానానికి చేరిన భారత బౌలర్లుగా నిలిచారు. ప్రస్తుతం వరుణ్ ఖాతాలో 733 పాయింట్లు ఉన్నాయి. వరుణ్ తర్వాత రవి బిష్ణోయ్ (8వ స్థానం) మాత్రమే టాప్ టెన్‌లో కొనసాగుతున్న భారతీయ బౌలర్ ఇక, టీ20 బ్యాటింగ్ విభాగంలో నెంబర్ వన్ బ్యాటర్‌గా అభిషేక్ శర్మ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు (ఎఅఅ తీజీనిఎతినిణబ బీజూటజీబివ). ఆసియా కప్‌లోని తొలి రెండు మ్యాచ్‌ల్లో అదరగొట్టడంతో తన పాయింట్ల (884)ను మెరుగుపరుచుకున్నాడు. టాప్ టెన్‌లో తిలక్ వర్మ (4), సూర్యకుమార్ యాదవ్ (7) ఉన్నారు. ఇక, ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ పాండ్యా తన టాప్ పొజిషన్‌ను నిలబెట్టుకున్నాడు. అక్షర్ పటేల్ 12వ స్థానం దక్కించుకున్నాడు.

## వరల్డ్ నెంబర్ వన్ బౌలర్‌గా వరుణ్ చక్రవర్తి..!

### ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా హవా..!




టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కెరియర్‌లో తొలిసారిగా కెరియర్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించాడు. ఐసీసీ బెస్ట్ నెంబర్ వన్‌గా బౌలర్‌గా నిలిచాడు. ఐసీసీ బుధవారం టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ఘనత సాధించిన మూడో భారతీయుడిగా నిలిచాడు. ర్యాంకింగ్స్‌లో ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ మూడు స్థానాలను ఎగబాకారు. వరుణ్ గతేడాది ఫిబ్రవరిలో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. మార్చి నుంచి అగ్రస్థానంలో ఉన్న న్యూజిలాండ్‌కు బౌలర్ జాకబ్ డఫీని అధిగమించి నెంబర్ వన్‌గా నిలిచాడు.తాజాగా యూఏసీ వేదికగా జరుగుతున్న ఆసియా కప్‌లో అద్భుత ప్రదర్శన చేసి బౌలర్ల ర్యాంకింగ్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. వరుణ్ చక్రవర్తి స్థిరమైన ఫామ్‌ను కొనసాగిస్తూ టీ20ల్లో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడని ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. అదే సమయంలో ఎడమచేతి వాటం స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 16 స్థానాలు ఎగబాకి 23వ స్థానానికి చేరుకున్నారు. స్పిన్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ఒక స్థానం మెరుగుపరుచుకొని 12వ స్థానానికి చేరుకున్నాడు. బుమ్రా 40వ స్థానానికి చేరుకున్నాడు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో హార్దిక్ పాండ్యా అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. టీమిండియా బ్యాటర్ అభిషేక్ శర్మ తన ర్యాంకులు పదిలం చేసుకున్నాడు. యూఏఈపై 16 బంతుల్లో 30 పరుగులు, పాక్‌పై 13 బంతుల్లోనే 31 పరుగులు చేసి కెరియర్‌లోనే అత్యధికంగా 884 రేటింగ్ పాయింట్లతో నెంబర్ వన్ బ్యాటర్స్ ఎ ్ ం న్ గా కొనసాగుతున్నాడు.టీమిండియా టీ20 వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగు స్థానాలు మెరుగుపరుచుకొని 39వ స్థానానికి చేరాడు. అయితే, తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ర్యాంకులు దిగజారాయి. తిలక్ రెండుస్థానాలు దిగజారి నాలుగో స్థానానికి, సూర్యకుమార్ ఒక స్థానం దిగజారి ఏడో ర్యాంకుకు చేరాడు. ఆసియా కప్ జట్టులో చోటు దక్కని యశస్వి జైస్వాల్ సైతం రెండు స్థానాలు దిగజారి 13వ స్థానికి చేరుకున్నాడరు. మాంచెస్టర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన తర్వాత ఇంగ్లాండ్ ఓపెనింగ్ జోడీ ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్ వరుసగా ఒక స్థానం ఎగబాకి రెండు, మూడు స్థానాలకు చేరారు.

## ఫైనల్లో గెలిస్తే.. ట్రోఫీ తీసుకోం.. వార్నింగ్ ఇచ్చిన సూర్యకుమార్ !

దుబాయ్: ఏషియన్ క్రికెట్ కౌన్సిల్‌కు భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్( వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇండియా ఫైనల్లో గెలిస్తే, అప్పుడు ట్రోఫీ ప్రజెంటేషన్ సమయంలో పీసీబీ చీఫ్ మోషిన్ నఖ్వీ ఉంటే, ఆ ట్రోఫీని అందుకోబోమని సూర్యకుమార్ అల్టిమేటం జారీ చేసినట్లు ఓ మీడియా కథనం ద్వారా తెలుస్తోంది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో పాక్ క్రికెటర్లకు టీమిండియా ప్లేయర్లు షేక్‌హ్యాండ్ ఇవ్వకపోవడం వివాదానికి దారి తీసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే భారత కెప్టెన్ సూర్య తన మరో అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేసినట్లు భావిస్తున్నారు.ఆదివారం జరిగిన షేక్‌హ్యాండ్ వివాదం తర్వాత పీసీబీ పెట్టిన షరతుల్లో కొన్నింటిని ఐసీసీ అంగీకరించినట్లు తెలుస్తోంది. భారత క్రికెటర్లు కూడా ఏషియన్ క్రికెట్ కౌన్సిల్‌కు కొన్ని షరతులు పెట్టారు. పాక్




అభ్యర్థన మేరకు మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ తొలగింపు విషయంలో ఐసీసీ తన ఆమోదాన్ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అతని స్థానంలో రిచీ రిచర్డ్‌సన్‌ను రిఫరీగా తీసుకునే అవకాశాలు ఉన్నాయి. పాక్, యూఏఈ మధ్య జరిగే మ్యాచ్‌కు రిచర్డ్‌సన్ రిఫరీ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.పీసీబీ చీఫ్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని అందుకోవడానికి ఇండియా ఆసక్తికరంగా లేదని కెప్టెన్ సూర్య ఏసీసీకి చెప్పినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఫైనల్లో ఇండియా గెలిస్తే, తాము నఖ్వీ నుంచి ట్రోఫీ అందుకోమని సూర్య అన్నాడు.

## పైక్రాఫ్ట్‌ను తొలగించం


దుబాయ్: 'కరచాలన వివాదం' నేపథ్యంలో మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రా?ఫ్టను తప్పించాలన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) డిమాండ్‌ను ఐసీసీ తిరస్కరించింది. ఆసియాకప్ మ్యాచ్ టాస్ సందర్భంగా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో కరచాలనం చేయవద్దంటూ పాక్ సారథి సల్మాన్ ఆఘాకు పైక్రారఫ్ట్ (జింబాబ్వే) సూచించాడని ఐసీసీకు పీసీబీ ఫిర్యాదు చేసిన విషయం విదితమే. అయితే, పాక్ డిమాండ్‌ను తిరస్కరిస్తూ పీసీబీకి మెయిల్ పంపినట్లు ఐసీసీ వర్గాలు తెలిపాయి. బుధవారం పాక్, యూఏఈ మధ్య జరిగే మ్యాచ్‌కు కూడా పైక్రాఫ్ట్ మ్యాచ్ రెఫరీగా వ్యవహరించాల్సి ఉంది. అయితే, పైక్రా?వ్టను తప్పించడానికి ఐసీసీ విముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో తమ మ్యాచ్‌లకు అతడిని దూరంగా ఉంచాలని పీసీబీ కోరే అవకాశం ఉంది. మధ్యే మార్గంగా రిచీ రిచర్డ్సన్ (వెస్టిండీ?స)ను రెఫరీగా నియమించాలని సూచించనున్నట్లు సమాచారం. ఆదివారం పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో గెలిచిన తర్వాత భారత ఆటగాళ్లు ప్రత్యర్థులతో హ్యాండ్ షేక్ చేయకుండా రావడం




చర్చనీయాంశమైంది. పహల్గాం బాధితులకు సంఘీభావంగానే తాము ఇలా చేసినట్లు సూర్యకుమార్ చెప్పాడు.రెఫరీ పైక్రాఫ్ట్‌ను తొలగించకపోతే టోర్నీని బహిష్కరిస్తామని ఒకానొక సమయంలో పాక్ బీరాలు పలికింది. అయితే, అది సాధ్యమయ్యే పని కాదని పాక్ బోర్డు వర్గాలు చెప్పాయి. టోర్నీని బహిష్కరిస్తే ఐసీసీ తమపై భారీగా జరిమానాలు విధించే అవకాశం ఉందని తెలిపాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అంత భారం పీసీబీ భరించలేదని వెల్లడించాయి. ఒకవేళ పాక్ జట్టు టోర్నీని బాయ్‌కాట్ చేస్తే టోర్నీ ఆదాయంలో 15 శాతం రెవెన్యూ.. అంటే సుమారు రూ. 106 నుంచి 141 కోట్ల మేర ఆదాయాన్ని కూడా పీసీబీ నష్టపోనుంది.

## వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లోకి నీరజ్ చోప్రా

టోక్యో: జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా. జపాన్‌లోని టోక్యోలో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఫైనల్లోకి ప్రవేశించాడు. ఇవాళ తొలి ప్రయత్నంలోనే నీరజ్ చోప్రా క్వాలిఫయింగ్ మార్క్ దాటేశాడు. అతను జావెలిన్‌ను 84.85 మీటర్ల దూరం విసిరాడు. అయితే ఈ టోర్నీలో ఆటోమెటిక్ క్వాలిఫయింగ్ మార్క్ 84.50 మీటర్లు లేదా అతని గ్రూపులో బెస్ట్ 12 మంది త్రోయర్లు ఫైనల్‌కు ప్రవేశిస్తారు. కానీ ఒలింపిక్ చాంపియన్ నీరజ్ మాత్రం తన ఫస్ట్ అటెంప్ట్‌లోనే క్వాలిఫయింగ్ మార్క్




దాటేసి ఫైనల్లో తన బెర్త్‌ను సొంతం చేసుకున్నాడు. టోక్యో ఈవెంట్‌లో ఇవాళ నీరజ్ తన పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. పారిస్ ఒలింపిక్స్ సమయంలో కూడా నీరజ్ తొలి ప్రయత్నంలోనే క్వాలిఫై అయి ఫైనల్లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే.

## టీమిండియా సెలెక్టర్లుగా ఆర్పీసింగ్, ప్రజ్ఞాన్ ఓజా..! ఎంజీఎంలో పేర్లను ఆమోదించనున్న బీసీసీఐ..!

టీమిండియా మాజీ ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ రుద్ర ప్రతాప్ సింగ్, ఎడమచేతి వాటం స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా సీనియర్ జాతీయ సెలక్షన్ కమిటీలో సభ్యులు ఎంపికైనట్లు సమాచారం. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని ప్రస్తుత ప్యానెల్ ఎస్ శరత్ కుమార్, సుబ్రతో బెనర్జీ స్థానంలో వీరిని నియమించినట్లు తెలుస్తున్నది. బీసీసీఐ వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం.. క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఇద్దరి పేర్లను సూచించింది. బోర్డు ఎంజీఎం ఇద్దరి పేర్లను ఆమోదించనున్నది. ఈ ఇద్దరు కలిసి అజీత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీతో పని చేయనున్నారు. జూనియర్ సెలక్షన్ కమిటీకి చైర్మన్‌గా ఎస్ శరత్ ఎన్నికయ్యే అవకాశం ఉంది.

ఆర్పీసింగ్ కెరియర్..

2007లో టీమిండియాకు టీ20 ప్రపంచకప్ అందించిన హీరోల్లో ఆర్పీసింగ్ ఒకడు. టెస్టుల్లోనూ భారత్ తరఫున అద్భుతంగా రాణించాడు. సెంట్రల్ జోన్ నుంచి వచ్చిన ఈ మాజీ ఆటగాడు ఉత్తర ప్రదేశ్ తరఫున ఎక్కువగా క్రికెట్ ఆడాడు. 2016-17లో రంజీ ట్రోఫీని గెలిచిన గుజరాత్ జట్టులో సభ్యుడు. ఈ సంవత్సరం ఆర్పీసింగ్‌కు 40 ఏళ్లు నిండనున్నాయి. ఆర్పీసింగ్ టీమిండియా తరఫున మొత్తం 82 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 124 వికెట్లు తీశాడు. ఇందులో 14 టెస్టులు, 58 వన్డేలు, 10 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఈ మాజీ బౌలర్ సుబ్రతో బెనర్జీ స్థానంలో సెలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు.

ప్రజ్ఞాన్ ఓఝా కెరీర్..

హైదరాబాదీ మాజీ బౌలర్ ప్రజ్ఞాన్ ఓఝా సైతం సెలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించబోతున్నాడు. ఓఝా టెస్ట్ స్పెషలిస్ట్. అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా తరఫున 144 వికెట్లు పడగొట్టాడు. ఇందులో 113 వికెట్లు టెస్టుల్లో తీశాడు. 21 వన్డేల్లో, టీ20 పది వికెట్లు తీశాడు. విశేషం ఏంటంటే.. తన చివరి అంతర్జాతీయ మ్యాచ్‌లో పదవి వికెట్లు కూల్చి వార్తల్లో నిలిచాడు. డొమెస్టిక్ క్రికెట్‌లో ఎక్కువగా ఓఝా హైదరాబాద్ తరఫున ఆడాడు. అలాగే, బెంగాల్, బిహార్ జట్ల తరఫున ఆడాడు. ఇక శరత్ స్థానంలో సెలెక్టర్‌గా పని చేయనున్నాడు.







# దాల్చిన చెక్క పాలతో ఇన్ని లాభాలా – దెబ్బకు షుగర్ లెవల్స్ నియంత్రణలో..!!



దాల్చిన చెక్క. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. దాల్చిన చెక్క ఘాటుగా ఉంటుంది. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దాల్చిన చెక్కను తీసుకుంటే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కానీ ఘాటుగా ఉంటుంది కాబట్టి దీన్ని నేరుగా తినలేరు. అయితే రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కాస్త దాల్చిన చెక్క పొడిని కలిపి తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయి. షుగరు లెవల్స్ ను నియంత్రణలో ఉంచుతాయి. దాల్చిన చెక్క పాలను తీసుకోవటం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దాల్చిన చెక్క పాలను తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. దాల్చిన చెక్క వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. టైప్ 2 డయాబెటిస్ లేదా ప్రీ డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవచ్చు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ అనే సమస్య ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. దాల్చిన చెక్క పాలను సేవిస్తే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. పాలలో, దాల్చిన చెక్కలో ఉండే అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. దీంతో సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అలాగే ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. దాల్చిన చెక్క పొడి కలిపిన పాలను తాగుతుంటే శరీరానికి క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. రాత్రి పూట దాల్చిన చెక్క పాలను సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మనస్సు ప్రశాంతంగా మారుతుంది. నిద్ర చక్కగా పడుతుంది. అలాగే దాల్చిన చెక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు ఈ పాలను రోజూ సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. అయితే కొవ్వు తీసిన పాలను తాగాల్సి ఉంటుంది. దాల్చిన చెక్క పాలలో సినమాల్డిహైడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. కనుక శరీరం లోపల, బయట ఉండే వాపులు తగ్గిపోతాయి. అయితే గర్భిణీలు, అలర్జీలు ఉన్నవారు, రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు, లివర్ సమస్యలు ఉన్నవారు మాత్రం ఈ పాలను తాగకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# బెండ.. వీరి ఆరోగ్యానికి హానికరం



దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు కొన్ని రకాల కూరగాయలకు దూరంగా ఉండాల్సి ఉంటుంది. బెండకాయ విషయంలో కూడా ఇది వర్తిస్తుంది. బెండకాయ ఆరోగ్యానికి మంచిది కాదని దీని అర్థం కాదు గానీ.. ఇందులో ఉండే మెగ్నీషియం, విటమిన్ ఏ, విటమిన్ కే, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మన ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతాయి. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు దీనికి దూరంగా ఉండటం మంచిది. వారిపై ఇది ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. కిడ్నీ సమస్యలతో బాధపడేవారు బెండకాయకు దూరంగా ఉండాలి. బెండకాయలో ఆక్సలేట్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలోని కాల్షియంతో కలిసి కాల్షియం ఆక్సలేట్ రాళ్లను ఏర్పరుస్తుంది. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటానికి బెండకాయలు పరోక్షంగా కారణమౌతాయి. ఇప్పటికే మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారు లేదా అలాంటి ఫ్యామిలీ హిస్టరీ ఉన్నవాళ్లు కూడా బెండకాయ తినడం మానుకోవాలి. తప్పనిసరిగా తినాలనిపిస్తే తక్కువ పరిమాణంలో తీసుకోవచ్చు. ఆ తర్వాత తగినంత నీళ్లు తాగాలి." కీళ్ల నొప్పులతో బాధపడేవారు కూడా బెండకాయ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరగడం వల్ల ఎముకలకు సంబంధించిన సమస్యలు త్వరగా వస్తాయి. బెండకాయలో ఉండే ఆక్సలేట్‌లు యూరిక్ యాసిడ్ స్ఫటికీకరణను ప్రోత్సహిస్తాయి. ఇవి కీళ్ల నొప్పులు, వాపులను మరింత పెంచుతాయి. ఎముకలకు సంబంధించిన వ్యాధులు ఉన్నవారు బెండకాయకు దూరంగా ఉండటం మంచిది. బెండకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. సాధారణంగా జీర్ణక్రియకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఉబ్బరం, గ్యాస్ట్రిక్, ఇరిటబుల్ బోవెల్ సిండ్రోమ్ లేదా జీర్ణశక్తి సమస్యలు ఉన్నవాళ్లు బెండకాయను తీసుకోవడం వల్ల ఆయా ఆరోగ్య సమస్యలు మరింత తీవ్రతరం కావడానికి అవకాశం ఉంది. ఇది కడుపులో తిమ్మిర్లు, అజీర్ణానికి దారి తీస్తాయి. రక్తం పలుచబరచే మందులు తీసుకునేవారు బెండకాయకు దూరంగా ఉండాలి. బెండకాయలో విటమిన్ కే అధికంగా ఉంటుంది. రక్తం గడ్డకట్టే ప్రక్రియకు విటమిన్ కే చాలా అవసరం. రక్తం పలుచబరచే మందులు తీసుకుంటున్నవారు తమ ఆహారంలో విటమిన్ కే పరిమాణాన్ని పరిమితం చేయాలి. ఈ సమయంలో బెండకాయను ఆహారంలో చేర్చుకుంటే మందుల ప్రభావం తగ్గుతుంది, ఇది రోగికి సమస్యలు సృష్టించవచ్చు 'దీన్ని తినడం వల్ల అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. అలర్జీ లక్షణాలలో దురద, దద్దుర్లు, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండవచ్చు. బెండకాయ తిన్న తర్వాత ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. పోషకాహార నిపుణులు బెండకాయను సరైన కూరగాయలతో, సమతుల్య పద్ధతిలో తినాలని సిఫార్సు చేస్తారు. ఉల్లిపాయలు, టమోటాలు లేదా బంగాళాదుంపలతో వండటం సురక్షితం, రుచికరంగా కూడా ఉంటుంది. పచ్చి బెండకాయలో అధిక కరిగే ఫైబర్ ఉన్నందున, ఎల్లప్పుడూ బాగా వండిన బెండకాయను తినాలి. పచ్చి బెండకాయ కొందరికి అజీర్తికి దారి తీయవచ్చు. బెండకాయలను తక్కువ మసాలా, అలాగే పరిమిత నూనెతో వండాలి, తద్వారా దాని పోషకాలు చెక్కుచెదరకుండా ఉంటాయి. డయాబెటిస్ లేదా జీర్ణ సమస్యలతో బాధపడేవారు దీన్ని పగటిపూట తినడం మంచిది. రాత్రిపూట తినడం వల్ల జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది. అంతేకాకుండా, పెరుగు లేదా మజ్జిగతో తినడం వల్ల జీర్ణక్రియకు మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

# భుజం నొప్పి.. ఫ్రోజెన్ షోల్డర్ కు ఉపశమనం కోసం ఇలా చెయ్యండి!

చాలామంది ఎదుర్కొంటున్న సమస్య ఫ్రోజెన్ షోల్డర్. భుజం కీళ్ళు గట్టిపడటం వల్ల చెయ్యి పైకి లేపలేని, నొప్పితో తెగ బాధ పడే పరిస్థితి ఈ ఫ్రోజెన్ షోల్డర్ కు ఉంటుంది. ఇది దేశవ్యాప్తంగా అనేక మందిని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా ఇది డయాబెటిస్ బాధితులలో కనిపిస్తుంది. అయితే ఫ్రోజెన్ షోల్డర్ నొప్పిని తగ్గించుకోవడానికి కొన్ని చిట్కాలు బాగా పనిచేస్తాయి. మనం ఇంట్లోనే చేసుకోగలిగిన చిట్కాలు ఏంటి అనేది తెలుసుకుందాం. ఫ్రోజెన్ షోల్డర్ తో ఈ సమస్యలు ఫ్రోజెన్ షోల్డర్ సమస్యలో భుజం క్యాప్సూల్స్ మంద పడి బిగుతుగా మారుతుంది. ఇది భుజం కదలికలను నియంత్రిస్తుంది. అసౌకర్యాన్ని కలిగిస్తుంది. 40 నుండి 60 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తులలో ఇది సాధారణంగా కనిపిస్తుంది. ఈ ఫ్రోజెన్ షోల్డర్ సమస్య కొన్ని నెలలు లేదా కొన్ని సంవత్సరాల పాటు కొనసాగుతుంది. ఈ సమస్యను ముందుగా ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి. ఫ్రోజెన్ షోల్డర్ ఉపశమనానికి ఇంటి చిట్కాలు ఫ్రోజెన్ షోల్డర్ సమస్య తగ్గడానికి మనం ఇంట్లోనే చేయగలిగిన కొన్ని చిట్కాలు ఉన్నాయి. హీట్ ప్యాడ్ ను ఉపయోగించడం , సున్నితమైన స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయటం భుజం మొబిలిటీ ని మెరుగుపరచడంలో సహాయపడతాయి ఇవి క్రమం తప్పకుండా చేయడం వల్ల నొప్పి నుండి కాస్త ఉపశమనం కలుగుతుంది. షోల్డర్ పసుపు వేసుకున్న వేడి వేడి పాలు తాగడం వల్ల కూడా ఫ్రోజెన్ షోల్డర్ ను నివారించవచ్చు. పసుపును పేస్టులా చేసి ఫ్రోజెన్ షోల్డర్ కు రాసిన కాస్త ఉపశమనం కలుగుతుంది. అల్లం టీ తాగడం వల్ల కూడా ఫ్రోజెన్ షోల్డర్ నుంచి కాస్త రిలీఫ్ లభిస్తుంది. అంతేకాదు మనం మంచి ఆహారాన్ని తినడం వల్ల, సమతుల్య ఆహారం కీళ్ల ఆరోగ్యానికి మద్దతు ఇచ్చి ఫ్రోజెన్ షోల్డర్ ను తగ్గిస్తుంది. వీటితో ఫ్రోజెన్ షోల్డర్ నుండి ఉపశమనం ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ తో ఉన్న ఆహారాలను తినడం ఫ్రోజెన్ షోల్డర్ కు ఉపశమనాన్ని కలిగిస్తుంది. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడం కూడా ఫ్రోజెన్ షోల్డర్ ను తగ్గిస్తుంది. ఇక వీటితో మాత్రమే కాకుండా ఫిజియోథెరపీ చేయించడం, వైద్యులను సంప్రదించి సరైన వైద్యాన్ని తీసుకోవడం కూడా ఫ్రోజెన్ షోల్డర్ కు అవసరం. ఇక ఫ్రోజెన్ షోల్డర్ సమస్య మరీ ఎక్కువగా బాధించకుండా ఉండాలంటే ప్రతిరోజు సున్నితమైన వ్యాయామాలను తప్పకుండా చేయాలి. మంచి ఆహారాలను తీసుకోవాలి.



# ఇది పిచ్చి మొక్క కాదు.. వంద అనారోగ్య సమస్యలకు చెక్..!



మన చుట్టూ పరిసరాల్లో చాలా మొక్కలను చూస్తుంటాం. రకరకాల మొక్కలు పెరుగుతుంటాయి. వాటిలో ఔషధ గుణాలు కలిగిన మొక్కలు కూడా చాలానే ఉన్నాయని మనకు తెలియదు. వాటిని పిచ్చి మొక్కలుగా భావిస్తుంటాం. కానీ ఈ మొక్కల్లో వంద అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టేంత సామర్థ్యం ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. వాటిలో వాము మొక్క ప్రధానమైనది. ఇది పిచ్చి మొక్కలా కనిపిస్తుంటుంది.. కానీ ఈ మొక్క ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంది. ఈ మొక్క అద్భుతమైన లాభాలను అందిస్తుంది.వాము మొక్క ఆకులను నీటిలో మరిగించి ఆ నీళ్లను తాగితే అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. వాము పలు వ్యాధులను నయం చేస్తుందని అంటున్నారు. అలాగే వాములోని థైమోల్ అనే సమ్మేళనం జీర్ణ ఎంజైమ్ ల ఉత్పత్తిని పెంచుతుది. తద్వారా ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా సహాయపడుతుందని నిపుణులు వివరిస్తున్నారు. అంతేకాక వాము గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం నుంచి ఉపశమనం కలిగిస్తుందని చెబుతున్నారు.ఈ ఆకులను తీసుకోవడం ద్వారా వల్ల దగ్గు, జలుబు, ఇతర శ్వాస సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుందని వైద్యులు వివరిస్తున్నారు. ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనంతో పాటుగా ఆస్తమా, బ్రాంకైటిస్ ఉన్నవారికీ మేలు జరుగుతుందని చెబుతున్నారు. ఆయుర్వేదంలో వామును కడుపు ఉబ్బరం, అలసట, విరేచనాలు, పొత్తికడుపు నొప్పి, శ్వాసకోశ సమస్యలు, ఆకలి వేయకపోవడం వంటి వివిధ చికిత్సలకు ఉపయోగిస్తారని వైద్యులు వివరిస్తున్నారు. అలాగే వాము శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# యాపిల్ సైడర్ వెనిగర్ బీపీ, డయాబెటిస్ బాధితులకు దివ్యౌషధం – ఈ జాగ్రత్తలతో..!!



యాపిల్ సైడర్ వెనిగర్. దీంతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు. యాపిల్ పండ్లను పులియబెట్టి యాపిల్ సైడర్ వెనిగర్‌ను తయారు చేస్తారు. ఇది అనేక పోషకాలను, ఔషధ విలువలను కలిగి ఉంటుంది. మనకు అనేక లాభాలను అందిస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌లో అసిటిక్ యాసిడ్ ప్రధాన సమ్మేళనంగా ఉంటుంది. ఇది మనకు ఆరోగ్య ప్రయోజనాలను కలగజేస్తుంది. బీపీ, డియాబెటిక్ నియంత్రణలోనూ మేలు చేస్తుంది. అయితే, వినియోగంలో మాత్రం జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. యాపిల్ సైడర్ వెనిగర్ షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తీసుకుంటే శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అధికంగా బరువు ఉన్నవారు కూడా దీన్ని తీసుకుంటే మేలు జరుగుతుంది. శరీరంలోని కొవ్వు కరిగేలా చేస్తుంది. కనుక బరువు తగ్గాలని చూస్తున్నవారు రోజూ దీన్ని తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌ను రోజూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. యాపిల్ సైడర్ వెనిగర్‌లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే బ్యాక్టీరియా, వైరస్‌లను నాశనం చేస్తాయి. దీంతో ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. రోగాలు రాకుండా ఉంటాయి. మరిన్ని కనుగొనండి ఆరోగ్యంగా వెనిగర్ సీమ రేగి పండు ఆరోగ్య వెనిగర్ ఆరోగ్యం వెనిగర్‌ను ఇక, యాపిల్ సైడర్ వెనిగర్ అంటే పులిసిన ఆహారం. కనుక ఇది జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది. ఇది ప్రో బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్ లో ఆమ్లత్వం అధికంగా ఉంటుంది. కనుక దీన్ని నేరుగా తాగకూడదు. నీటితో కలిపి తాగాల్సి ఉంటుంది. దంతాలకు ఇది తగలకుండా తాగాల్సి ఉంటుంది. లేదంటే దంతాలపై ఉండే ఎనామిల్ పొర దెబ్బ తినే అవకాశాలు ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్‌ను నేరుగా తాగితే ఆహార నాళంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు వస్తాయి. కనుక కచ్చితంగా నీటితో కలిపి తీసుకోవాల్సి ఉంటుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌ను రోజుకు 15 నుంచి 30 ఎంఎల్ మోతాదులో తీసుకోవచ్చు. ఉదయం అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాల్సి ఉంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ రోజంతా నియంత్రణలో ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్‌ను నెమ్మదిగా తాగాలి. ఒకేసారి తాగేయకూడదు. ఇలా యాపిల్ సైడర్ వెనిగర్‌ను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.




శ్రీచక్ర
గురువారం సెప్టెంబర్ 18 2025



# సినిమా



## మౌళికి మరో బంపరాఫర్



: సినీ ఇండస్ట్రీలో బ్యాక్ గ్రౌండ్ అనేది ఎంట్రీ వరకే పనికొస్తుంది తప్పించి ఆ తర్వాత సొంత టాలెంట్ లేకపోతే వాళ్లని ఆడియన్స్ ఎంకరేజ్ చేయరు. టాలెంట్ ఉంటే కాస్త లేటైనా సరే స్టార్లుగా మారొచ్చని ఇప్పటికే ఎంతోమంది ప్రూవ్ చేశారు. టాలెంట్ ఎవరి సొత్తూ కాదు అని అదేదో పాటలో ఉన్నట్టు మంచి కథ, దాన్ని ఆడియన్స్ వరకు తీసుకెళ్లే టాలెంట్ ఉంటే ఎవరైనా సక్సెస్ అవొచ్చు. మిరాయ్ తో సూపర్ సక్సెస్ ఇదే విషయాన్ని చెప్తున్నారు మంచు మనోజ్. మోహన్ బాబు కొడుకుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మనోజ్, ఆ తర్వాత తనకంటూ సొంత గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ కొంత కాలంగా మనోజ్ కెరీర్ ఫామ్ లో లేదు. రీసెంట్ గా మిరాయ్ సినిమాతో మంచి సక్సెస్ ను అందుకున్న మనోజ్, మిరాయ్ సక్సెస్‌మీట్ కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సక్సెస్ అవాలంటే స్టార్ల కొడుకులే కానక్కర్లేదు టాలీవుడ్ లో రీసెంట్ గా సక్సెస్ అయిన సినిమాల గురించి మాట్లాడుతూ లిటిల్ హార్ట్స్ సక్సెస్ గురించి ప్రస్తావించారు మనోజ్. ఇండస్ట్రీలో హీరోగా నిలదొక్కుకోవాలంటే చిరంజీవి, మోహన్ బాబు కొడుకులే కానక్కర్లేదని, మంచి టాలెంట్, కష్టపడే తపన ఉండే ఎవరైనా సక్సెస్ అవొచ్చని రీసెంట్ గా లిటిల్ హార్ట్స్ మూవీతో యూట్యూబర్ మౌళి నిరూపించాడని మనోజ్ ప్రశంసించారు. అక్కడితో ఆగకుండా నీ సినిమాలో ఎప్పుడైనా విలన్ పాత్ర ఉంటే నేను తప్పకుండా చేస్తానని మౌళికి మీడియా ముఖంగా బంపరాఫర్ ఇచ్చారు మంచు మనోజ్. మిరాయ్ మూవీ సక్సెస్ విషయంలో ఎమోషనల్ అయిన మనోజ్, సినిమా చూశాక తన తల్లి తనను హగ్ చేసుకుని ఎమోషనల్ అవడంతో పాటూ మహావీర్ లామా క్యారెక్టర్ లో నా బిడ్డ అదరగొట్టాడని చెప్పడమే తనకు దక్కిన పెద్ద కాంప్లిమెంట్ అని చెప్పారు మనోజ్. రాజాసాబ్ రికార్డులు తిరగరాస్తుంది ఈ మధ్య ఆడియన్స్ థియేటర్లకు రావడం లేదనే అపోహ జనాల్లో బాగా ఉండిపోయిందని, కానీ మంచి కంటెంట్ తో వస్తే తెలుగు ఆడియన్స్ ఎప్పుడూ ఎంకరేజ్ చేస్తారని చెప్పిన మనోజ్, టి.జి విశ్వప్రసాద్ లాంటి మంచి నిర్మాతను తానెప్పుడూ చూడలేదని, సినిమా కోసం ఆయన ఏమైనా చేస్తారని, ప్రభాస్ హీరోగా రాబోయే రాజా సాబ్ రికార్డులు తిరగరాస్తుందని చెప్పారు. తన నెక్ట్స్ మూవీగా డేవిడ్ రెడ్డి రానుందని, ఆ తర్వాత అబ్రహం లింకన్, రక్షక్ సినిమాలు చేస్తున్నట్టు మనోజ్ వెల్లడించారు.

## కళ్లు చూసి ఎగతాళి చేశారు.. కానీ ఇప్పుడు..



: మనిషి అన్న తర్వాత లోపాలు సహజం. అయితే కొన్ని లోపాలకు భగవంతుడు పుట్టుకతోనే ఇస్తే మరికొన్ని మాత్రం మనం చేతులారా చేసుకుంటే వస్తాయి. ఆ లోపాలను చూసి కొందరు ఎగతాళి చేస్తూ ఉంటారు. ఫేమస్ డ్యాన్స్ మాస్టర్ గా పేరు సంపాదించుకున్న శాండీ మాస్టర్ ను కూడా అలానే గేలి చేశారట. తన కళ్లను చూసి డెత్ గోట్ ఐస్ అంటూ ఏడిపించేవారని చెప్పారు శాండీ. కళ్లను చూసి ఏడిపించారు లియో, లోక, తాజాగా కిష్కింధపురి సినిమాల్లో విభిన్న పాత్రల్లో విలన్ గా నటించి అందరి దృష్టిని ఎట్రాక్ట్ చేసిన శాండీ మాస్టర్ రీసెంట్ గా తన జర్నీ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలను బయటపెట్టారు. అందరూ ఏడిపించిన ఆ కళ్ల వల్లే తాను ఇవాళ ఈ స్థాయిలో ఉన్నానని, ఆ కళ్లు చూసే లోకేష్ కనగరాజ్ తనకు లియోలో సైకో క్యారెక్టర్ ను ఆఫర్ చేశారని అన్నారు. స్క్రీన్ పై చూసి అంతా షాకయ్యారు లియో సినిమా తర్వాత తనకు సైకో క్యారెక్టర్లు ఎక్కువగా వస్తున్నాయని, ఆ సినిమా లేకపోతే కిష్కింధపురిలో ఛాన్స్ వచ్చేది కాదని చెప్పారు. కౌశిక్ తన క్యారెక్టర్ ను డిజైన్ చేసిన విధానం ఎంతో ఎగ్జైట్ చేసిందని, అందుకే ఆ క్యారెక్టర్ ను రిలీజ్ వరకు సీక్రెట గా ఉంచామని, రిలీజయ్యాక స్క్రీన్ పై తనను అలా చూసి ఆడియన్స్ ఆశ్చర్యపోయారని చెప్పారు శాండీ. విశ్వవ పుత్ర గా మెప్పించిన శాండీ కిష్కింధపురిలో విశ్వవ పుత్ర అనే దెయ్యం పాత్రలో నటించిన శాండీకి అందరి నుంచి మంచి ప్రశంసలు వస్తున్నాయి. విశ్వవపుత్ర క్యారెక్టర్ చేయడం అంత ఈజీ కాదు. అంగవైకల్యం ఉన్నట్టు కనిపించాలి, ప్రతీ సీన్ లోనూ తన పాత్రకు గూని ఉన్నట్టు చూపించాలి. అయినప్పటికీ ఆ పాత్రను ఎంతో ఈజ్ తో చేసి అందరినీ మెప్పించారు. రూ. 100, 150 కోసం డ్యాన్స్ చేశా తాను ఈ పొజిషన్ రావడానికి ఎంతో కష్టపడ్డానని, చిన్నప్పుడు రూ.100, రూ.150 కోసం గుళ్లల్లో, పెళ్లిళ్లలో డ్యాన్సులు వేశానని చెప్పిన శాండీ ప్రస్తుతం తన ఫోకస్ అంతా యాక్టింగ్ పైనే ఉందని, ప్రస్తుతం పా. రంజిత్ నిర్మాణంలో హీరోగా ఓ సినిమాను చేస్తున్నానని, మలయాళంలో కథనార్ లో విలన్ రోల్ చేస్తున్నానని చెప్పారు. అలా అని డ్యాన్స్ ను వదిలేయడం లేదని, రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ కెరీర్ లో ముందుకెళ్లాలనుకుంటున్నట్టు శాండీ చెప్పారు.



## ఓజి కంప్లీట్ యాక్షన్ మూవీ కాదు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా టాలీవుడ్ యంగ్ టాలెంట్ సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా ఓజి. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్. అనౌన్స్‌మెంట్ నుంచే ఓజి పై అందరికీ మంచి అంచనాలున్నాయి. ఇమ్రాన్ హాష్మీ విలన్ గా నటిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను మొదలుపెట్టింది. ఓజిలో యాక్షన్ ను మించి ఫ్యామిలీ డ్రామా ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన హీరోయిన్ ప్రియాంక, సినిమా గురించి, పవన్ తో స్క్రీన్ షేర్ చేసుకున్న అనుభవం గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించారు. ఇదిలా ఉంటే ఓజి సినిమాను అనౌన్స్ చేసినప్పటి నుంచే ఇదొక స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ డ్రామా అని ఎంతో హైప్ ఇచ్చుకుంటూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఓజి సినిమా కేవలం గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా మాత్రమే కాదని, ఇందులో యాక్షన్ ను మించి ఫ్యామిలీ డ్రామా ఉంటుందని చెప్పి అందరికీ షాకిచ్చారు. పవన్ కళ్యాణ్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం నా అదృష్టం ఫ్యామిలీ డ్రామా చుట్టూ యాక్షన్ ఓ పార్ట్ లా ఉంటుంది తప్పించి, ఓజి కంప్లీట్ యాక్షన్ డ్రామా కాదని ప్రియాంక చెప్పారు. సినిమాలో ఓజాస్ లైఫ్ ను మలుపు తిప్పే కణ్మణి పాత్రలో కనిపిస్తానని చెప్పిన ప్రియాంక, ఇప్పటివరకు తాను చేసిన పాత్రల్లో ఈ క్యారెక్టర్ తనకెంతో స్పెషల్ అని, పవన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే ఛాన్స్ రావడం ప్రతీ రోజూ అదృష్టంగానే భావిస్తానని ఆమె చెప్పారు. ఇప్పుడు పవన్ మరింత బాధ్యతగా ఉంటున్నారు ఓజి కోసం రెండున్నరేళ్లుగా వర్క్ చేస్తున్నానని చెప్పిన ప్రియాంక, ఎలక్షన్స్ లో గెలవక ముందు పవన్ ఎప్పుడు చూసినా సెట్ లో కూడా ఏదోకటి ఆలోచిస్తూనే ఉండేవారని, అస్సలు ఖాళీగా ఉండేవారు కాదని, పార్టీకి సంబంధించిన ఎవరితోనైనా మాట్లాడటం, లేదంటే పుస్తకాలు చదవడం లాంటివో చేసేవారని, ఎలక్షన్స్ లో గెలిచి డిప్యూటీ సీఎం అయ్యాక ఆయన సంతోషంగా, ప్రశాంతంగా మరింత బాధ్యతగా కనిపిస్తున్నారని, గతంతో పోలిస్తే ఇప్పుడు కాస్త నవ్వుతున్నారని, అంత పెద్ద స్థాయిలో ఉన్నా ఆయనెప్పుడూ సింపుల్ గానే ఉంటారని, నిత్యం ప్రజల గురించే ఆలోచిస్తుంటారని ప్రియాంక తెలిపారు. పవన్ క్రేజ్ ను ఊహించలేకపోయా పవన్ కళ్యాణ్ కు మంచి క్రేజ్ ఉందనే విషయం తనకు ముందే తెలుసని, కానీ ఆ క్రేజ్ ఈ స్థాయిలో ఉంటుందని తనకు తెలియదని, ఆయనతో కలిసి జర్నీ చేయడం మొదలుపెట్టాకే అసలు విషయం తెలిసిందని, ఎంత క్రేజ్, స్టార్‌డమ్, ఫేమ్ ఉన్నా ఆయన మాత్రం చాలా సింపుల్ గా ఉండటానికే ఇష్టపడుతూ, అందరినీ ఒకేలా చూస్తారని, అప్పుడప్పుడు ఆయన ఒక్కరే కూర్చుని ఉన్నప్పుడు పక్కకెళ్లి కూర్చునేదాన్నని, ఆ టైమ్ లో తనకు పుస్తకాల గురించి, పాలిటిక్స్ గురించి చెప్పేవారని ఆయన ఆన్ స్క్రీన్ పైనే కాదు, ఆఫ్ స్క్రీన్ లోనూ హీరోనే అని ప్రియాంక తన అభిమానాన్ని చాటుకున్నారు.

## మరోసారి విజయ్ హాలీవుడ్ టచ్.. ఈసారైనా సక్సెస్ అవుతాడా?

విజయ్ దేవరకొండను కింగ్డమ్ సినిమా నిరాశ పర్చింది. తొలుత సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చినా లాంగ్ రన్ లో నిలదొక్కుకోలేకపోయింది. దీంతో సరైన హిట్ కోసం విజయ్ ఇంకా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయన తన తదుపరి సినిమాపైనే ఆశలన్నీ పెట్టుకున్నారు. ప్రస్తుతం విజయ్ ప్రముఖ దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ తో ఓ సినిమా చేస్తున్నారు. ఇది ఎఆ 14 ప్రాజెక్ట్ టైటిల్ తో పాన్ ఇండియా లెవెల్ లో తెరకెక్కుతుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈ సినిమా రూపొందుతోంది. నేషనల్ క్రష్ రష్మిక మంధన్నా హీరోయిన్ గా నిటిస్తుంది. టాలీవుడ్ లో వీళ్లది జోడీ సెన్సేషల్ జోడీ కావడంతో సినిమాపై హైప్ ఉంది. అయితే ఇంకో విషయం ప్రస్తుతం ఆసక్తిని రేపుతోంది. అదేంటంటే, హాలీవుడ్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ ఈ సినిమాలో విలన్ పాత్రలో కనిపించనుండడమే! హాలీవుడ్‌లో ది మమ్మీ సిరీస్ ద్వారా పాపులారిటీ తెచ్చుకున్న ఆర్నాల్డ్ వోస్లూ.. ఈ చిత్రంతో టాలీవుడ్ లో తన అరంగేట్రం చేయబోతున్నారు. ఈ సినిమా కథలో విజయ్ దేవరకొండ డైనమిక్ రోల్ లో కనిపించబోతున్నారు. రాహుల్ సంకృత్యాన్ తన స్టోరీ టెల్లింగ్ తో సినిమాకు ప్రత్యేక ఆకర్షణను తీసుకురావడం, అలాగే హాలీవుడ్ స్టార్ ఆర్నాల్డ్ తో కలిసి స్క్రీన్ షేర్ చేయడం ఈ సినిమాకు గ్లోబల్ లెవెల్ లో మార్కెట్ అయ్యే ఛాన్స్ ఉంది. దీంతో ఈ సినిమాపై సోషల్ మీడియాలో ప్రస్తుతం భారీ హైప్ క్రియేట్ అయ్యింది. విజయ్ ఫ్యాన్స్ కూడా ఈ సినిమాకు గ్లోబల్ మార్కెట్ లో మంచి రెస్పాన్ ఉంటుందని భావిస్తున్నారు. అంతేకాకుండా



ఈ ప్రాజెక్ట్ ఇండియన్ సినిమా స్కేల్ ను మరింత పెంచడంలో కీలకంగా మారవచ్చని టాలీవుడ్ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ హైదరాబాద్ లో షూటింగ్ జరుపుకుంటుంది. కాగా, విజయ్ కు సరైన హిట్ పడక చాలా కాలం అయ్యింది. గతంలో ఎన్నో అంచనాలతో వచ్చిన లైగర్, వరల్డ్ ఫేమల్ లవర్, ఖుషి. ఫ్యామిలీ స్టార్ అన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద డీలా పడ్డాయి. కింగ్డమ్ ఫర్వాలేదనిపించినా.. ఆశించిన స్థాయి విజయం అయితే కాదు. మరి పాన్‌ఇండియా రేంజ్ లో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ విజయ్ ను నిలబెడుతుందా లేదా అనేది చూడాలి.

## హిట్ కాంబో బ్యాండ్ మేళం వాయిస్తున్నారు..!

ఒక సినిమా హిట్ పడితే ఆ కాంబోకి ఎంత క్రేజ్ వస్తుందో అందరికీ తెలిసిందే. అది స్టార్స్ మాత్రమే కానక్కర్లేదు. యంగ్ పెయిర్ కి కూడా అదే రేంజ్ క్రేజ్ ఉంటుంది. రీసెంట్ గా కోర్ట్ సినిమాతో సూపర్ హిట్ జోడీగా పాపులర్ అయ్యారు. హర్ష్ రోషన్, శ్రీదేవి. నాని నిర్మాతగా రామ్ జగదీష్ డైరెక్షన్ లో తెరకెక్కిన కోర్ట్ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఈ సినిమాలో హర్ష్, శ్రీదేవి జోడీ కూడా అదిరిపోయింది. కథలెన్నో చెప్పారు కవితల్ని రాశారంటూ ఇద్దరి ప్రేమకథకు ఆడియన్స్ ఆమోదం తెలిపారు.బ్యాండ్ మేళం ఫస్ట్ గ్లింప్స్.. కోర్ట్ సినిమా కథ వేరు కానీ అందులో ఈ యువ జంట తమకు స్కోప్ ఉన్నంత వరకు ఇంప్రెస్ చేసింది. ఆ సినిమా ఎలాగు హిట్ అయ్యింది కాబట్టి అదే హిట్ పెయిర్ తో మరో సినిమా చేస్తున్నారు. కోనా ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ లో మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో బ్యాండ్ మేళం సినిమా వస్తుంది. ఈ సినిమాను కావ్య, శ్రీవ్య నిర్మిస్తున్నారు. సినిమాను సతీష్ జువ్వాజీ డైరెక్ట్ చేస్తున్నారు. బ్యాండ్ మేళం సినిమా ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. కోర్ట్ సినిమాలో ఇద్దరి పాత్రలకు భిన్నంగా ఇద్దరు బ్యాండ్ మేళంలో యువ ప్రేమికులుగా కనిపిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ ఇంప్రెస్ చేసింది. సినిమాకు విజయ్ బుల్గానిన్ మ్యూజిక్ అందిస్తున్నారు. కోర్ట్ సినిమాకు ఈ జంటకు ఆయనే అదిరిపోయే సాంగ్ ఇచ్చాడు. ఇప్పుడు అతనే మళ్లీ ఈ బ్యాండ్ మేళం సినిమాకు పనిచేస్తున్నారు. కోనా వెంకట్ ప్రొడక్షన్ నుంచి కొద్దిపాటి గ్యాప్ తర్వాత వస్తున్న సినిమా ఇది. బ్యూటిఫుల్ లవ్ స్టోరీగా.. సూపర్ హిట్ జోడీ కాబట్టి స్టోరీ, స్క్రీన్ ప్లే ఏమాత్రం ఆసక్తికరంగా ఉన్నా కూడా సినిమా సక్సెస్ అవుతుంది. ఈమధ్య యువ నటులు తమ సత్తా చాటుతున్నారు. క్యూట్ లవ్ స్టోరీస్ తో వాళ్లు చేస్తున్న హంగామా ఒక రేంజ్ లో ఉంది. కోర్ట్ తో హర్ష్ రోషన్, శ్రీదేవి జోడీ సూపర్ పాపులర్ కాగా ఆ జంట కలిసి చేస్తున్న బ్యాండ్ మేళం కూడా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుంది



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**